కాల్పులకు తెగబడ్డ పాక్.. గాయపడ్డ ఇద్దరు భారత జవాన్లు

హైదరాబాద్, ఏప్రిల్ 2: పాక్ మరోసారి కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడిచింది. గురువారం తెల్లవారుజామున పాక్ జరిపిన కాల్పుల్లో ఇండియన్ ఆర్మికి చెందిన ఇద్దరు సైనికులు గాయపడ్డారు. జమ్ముకశ్మీర్ పూంచ్ జిల్లాలోని బాలాకోట్ సెక్టార్‌లో నియంత్రణ రేఖ వెంబడి ఈ ఘటనలో 14 పంజాబ్ రెజిమెంట్‌కు చెందిన నాయిబ్ సుబేదార్ సత్పాల్, హవల్దార్ ధర్మపాల్ గాయపడ్డారు. ప్రస్తుతం వారి పరిస్థితి బాగానే ఉందని, పాక్ కాల్పులను తీవ్రంగా ప్రతిఘటించామని అధికారులు ప్రకటించారు. రాజౌరీ, పూంచ్ సెక్టార్లలోని భారత శిభిరాలపై పాక్ గత ఐదురోజులుగా కాల్పులకు పాల్పడుతున్నది. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఈ ఏడాది జనవరి 1 నుంచి ఫిబ్రవరి 23 వరకు కాల్పుల విరమణ ఒప్పందం అతిక్రమణకు సంబంధించి 646 ఘటనలు చోటుచేసుకున్నాయి.

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శుక్రవారం 3-4-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 213 | పేజీలు: 4 | వెల: రూ.1/-

లాక్‌డౌన్ ఎత్తేశాక ఎలా కంట్రోల్ చేద్దాం?

న్యూఢిల్లీ నుంచి వివిధ రాష్ట్రాల సిఎంలతో కరోనా కట్టడిపై వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, హర్షవర్ధన్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రాల సిఎంలను ప్రశ్నించిన ప్రధాని మోడీ
కలసికట్టుగా నిర్ణయం తీసుకోవాలని సూచన
ఒక్కటై కృషి చేయడం ప్రశంసనీయమని సిఎంలకు కితాబు
వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చించిన ప్రధాని మోడీ
ఎపికి నిధులిచ్చి ఆదుకోవాలన్న సిఎం జగన్
తెలంగాణలో తీసుకుంటున్న చర్యలపై కెసిఆర్ వివరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ ముగిశాక ప్రజలంతా మూకుమ్మడిగా బయటకొచ్చే అవకాశం ఉందని ఇదే జరిగితే మరోసారి కరోనా వ్యాప్తి చెందే అవకాశం ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. దీన్ని అధిగమించేందుకు రాష్ట్రాలు, కేంద్రం సంయుక్తంగా పరిష్కార వ్యూహాన్ని రూపొందించు కోవాలని సూచించారు. అన్ని రాష్ట్రాల సీఎంలతో ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ అనుమానం వ్యక్తంచేశారు. దేశంలో కోవిడ్-19 పరిస్థితిపై ప్రధాని సమావేశంలో చర్చించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర వైద్యారోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్ భేటీలో పాల్గొన్నారు. సమావేశం సందర్భంగా రాష్ట్రాల సీఎంలు స్పందిస్తూ... క్లిష్ట సమయంలో ప్రధాని తన నాయకత్వ ప్రతిభను చూపారన్నారు. ఢిల్లీ మర్కజ్ వెళ్లొచ్చిన వారి వివరాలు సేకరించినట్లు ప్రధానికి తెలిపారు. కరోనా పాజిటివ్ కేసులు పెరగకుండా తీసుకున్న చర్యలను ఆయా రాష్ట్రాల సిఎంలు ప్రధానికి వివరించారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ... కరోనా కట్టడికి రాష్ట్రాలు ఒక్కటై కృషి చేయడం ప్రశంసనీయమని కొనియాడారు. ఒక్క ప్రాణం కూడా పోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఈ నెల 14వ తేదీతో లాక్‌డౌన్ ముగియనున్న నేపథ్యంలో ప్రజలంతా మూకుమ్మడిగా బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు. కావునా రాష్ట్ర ప్రభుత్వాలు తగిన వ్యూహాలు ఆలోచించుకుని చర్యలు చేపట్టాలన్నారు. కరోనా కట్టడికి స్వచ్ఛంద, సంక్షేమ సంస్థల, సామాజిక నేతల సహకారం తీసుకోవాలని సూచించారు. కరోనా నియంత్రణకు సహకరిస్తున్న అందరికీ ప్రధాని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పరిస్థితులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధానికి వివరించారు. కరోనా వైరస్ వ్యాప్తి నివారణకు తీసుకుంటున్న చర్యలను వారికి తెలిపారు. గడిచిన రెండు రోజులుగా రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో కరోనా పాజిటివ్ కేసులు నమోదు కావడానికి గల కారణాలను ఈ సమావేశంలో సీఎం వివరించారు. ఏపీలో నమోదైన మొత్తం పాజిటివ్ కేసుల్లో 111 కేసులు ఢిల్లీ వెళ్లి వచ్చిన వారు, వారితో కాంటాక్టు అయినవారేనని సీఎం జగన్ స్పష్టం చేశారు. కరోనాను ఎదుర్కోవడంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విధానాలు అనుసరిస్తోందని,13 జిల్లాల ప్రధాన కేంద్రాల్లో కరోనా వైరస్ సోకిన వారికి చికిత్స అందించడానికి ప్రత్యేకంగా ఆస్పత్రులను కేటాయించామన్నారు. 10,933 నాన్ ఐసీయూ బెడ్స్, 622 ఐసీయూ బెడ్స్ ఈ ఆస్పత్రుల్లో సిద్ధం చేశాం. మొత్తంగా 1000 ఐసీయూ బెడ్లను సిద్ధంగా ఉంచాం. దీనికి తోడుగా ప్రధాన పట్టణాలు, నగరాల్లో ఐసోలేషన్ కోసం మరో 20వేల బెడ్లను రెడీ చేశాం. అంతేకాక క్షేత్రస్థాయిలో నిరంతరం గట్టి పర్యవేక్షణ చేస్తున్నాం. రాష్ట్రంలో కరోనా లక్షణాలు ఉన్నవారిని గుర్తించడానికి కుటుంబాల వారీగా సర్వే చేస్తున్నాం. ఢిల్లీలో తబ్లిగీ జమాతే సదస్సుకు హాజరైన వారిని క్వారంటైన్‌కు తరలించాం. వారితో కాంటాక్టులో ఉన్నవారిని గుర్తించి.. పరీక్షలు నిర్వహించి, మంచి వైద్యం అందిస్తున్నామని వివరించారు. వైద్యపరంగా ఇప్పుడున్న యంత్రాంగాన్ని, పరికరాలను పూర్తిస్థాయిలో మోహరిస్తున్నాం. అయితే అధిక సంఖ్యలో పరీక్షలు నిర్వహించడానికి టెస్టు కిట్లు, పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్‌మెంట్ మరిన్ని కావాల్సిన అవసరం ఉంది. ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా తప్పనిసరి పరిస్థితుల్లో ప్రభుత్వ ఉద్యోగులకు ఈనెలలో ఇవ్వాల్సిన జీతాల్లో యాభైశాతం వాయిదా వేశాం. ఆదాయం గణనీయంగా తగ్గడమే కాకుండా, కరోనా నివారణా చర్యలకోసం అనుకోకుండా ఖర్చులు పెరిగాయి. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఒత్తిళ్లకు గురవుతోంది. ఇది దృష్టిలో ఉంచుకోవాలని సీఎం వైఎస్ జగన్ ప్రధాని మోదీని కోరారు. కాగా, ప్రధానితో సమావేశంలో సీఎం జగన్‌తో పాటు.. ఉపముఖ్యమంత్రి ఆళ్ల నాని, హోంమంత్రి మేకతోటి సుచరిత, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతమ్ సవాంగ్ పాల్గొన్నారు. హైదరాబాద్‌లో సిఎం కెసిఆర్, మంత్రి ఈటెల రాజేందర్, సిఎస్ సోమేశ్ కుమార్, డిజిపిలు పాల్గొన్నారు.

ముంబైలో ఆస్పత్రి వర్గాల నిర్లక్ష్యం

మూడ్రోజుల పసికందుకు కరోనా
తల్లీబిడ్డలను రక్షించాలంటూ భర్త వినతి

ముంబయి,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): భారత్‌లో రోజురోజుకి పెరుగుతున్న కరోనా మహమ్మారి కట్టడికి ప్రభుత్వం తీవ్ర కృషి చేస్తున్నప్పటికీ కొందరి నిర్లక్ష్యం కారణంగా వైరస్ బాధితుల సంఖ్య పెరుగుతూనే ఉంది. తాజాగా ముంబయిలోని ఒక మహిళకు, మూడు రోజుల క్రితం జన్మించిన ఆమె బిడ్డకు కరోనా సోకింది. వారివురిని కరోనా వైరస్ బారి నుంచి రక్షించాలని ముంబయికి చెందిన మహిళ భర్త ప్రధాని మోదీని, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రేను అభ్యర్థించాడు. ముంబయిలోని చెంబూర్ సబర్బన్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి గత వారం తన భార్యను డెలివరీ కోసం స్థానిక ఆస్పత్రిలో చేర్పించాడు. అక్కడ ఆమె ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవానంతరం వారిని ప్రైవేట్ గదికి తరలించారు. కొద్ది సేపటి తర్వాత అదే గదిలో మరో రోగిని కూడా ఉంచారు. అయితే ఆ రోగికి కరోనా సోకిందనే విషయాన్ని ఆస్పత్రి వర్గాలు దాచిపెట్టాయని మహిళ భర్త ఆరోపించాడు. నా భార్యకు, మూడు రోజుల బిడ్డకు పరీక్షల్లో కరోనా పాజిటివ్ అని తేలింది.కేవలం ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా వారికి వైరస్ సోకింది. నాలా మరెవరికి జరగకూడదు. ప్రభుత్వం నా భార్య, బిడ్డలకు మెరుగైన వైద్యం అందించి వారిని కాపాడాలని వీడియో ద్వారా అభ్యర్థించాడు. ప్రసుతం ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అయితే ఇప్పటి వరకు మహారాష్ట్రలో 335 మందికి కరోనా సోకింది. వీరిలో 42 మంది వైరస్ నుంచి కోలుకుని ఆస్పత్రిలో మేం ఉన్న గదిలోనే కరోనా సోకిన వ్యక్తిని కూడా ఉంచారు. అతనికి కరోనా ఉందనే విషయాన్ని ఆస్పత్రి వర్గాలు మాకు చెప్పలేదు. అంతేకాకుండా కదల్లేని పరిస్థితుల్లో ఉన్న నా భార్యను ఆస్పత్రి నుంచి వెళ్లిపొమ్మన్నారు. కారణం అడిగితే బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు ఖాళీ చేయిస్తున్నామని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. అయితే పరీక్షల్లో నా భార్యకు, మూడు రోజుల బిడ్డకు కరోనా పాజిటివ్ అని తేలడంతో వారిని కస్తూర్బా ఆస్పత్రిలోని కరోనా వార్డుకు తరలించారు.

నెక్కొండలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం

ఎర్రబెల్లితో కలసి ప్రారంభించిన మంత్రి నిరంజన్ రెడ్డి
రైతులకు అండగా ధాన్యం కొంటామని హామీ

వరంగల్ రూరల్ ,ఏప్రిల్2 (ఆర్ఎన్ఎ): రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, ధాన్యం మొత్తాన్ని పరభుత్వమే కొనుగోలు చేస్తుందని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. కరోనా నేపథ్యంలో రైతులు ఇబ్బందులు పడకుండా వెసలుబిఆటు ఇచ్చామని అన్నారు. రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దన్నారు. నర్సంపేట నియోజకవర్గం నెక్కొండలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రులు నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. నెక్కొండలో కొనుగోలు కేంద్రం ప్రారంభం అనంతరం చెన్నారావుపేట మండలం అమీనాబాద్, నర్సంపేట మండలం ముథోజిపేటలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. యాసంగిలో రైతులు మొక్కసాగుకు మొగ్గుచూపాల్సిందిగా కోరారు. ఈ కాలంలో మొక్కజొన్న విపరీతంగా దిగుబడి వస్తుందన్నారు. 53 వేల ఎకరాల మొక్కసాగుతో నర్సంపేట నియోజక వర్గం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. మానవాళి కనిపించని పెనుముప్పుతో పోరాడుతుందన్నారు.

ఈ కష్టకాలంలో అనివార్యంగా ముందుకు తీసుకుపోవాల్సింది వ్యవసాయమేనన్నారు. 14 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుదన్న అంచనాతో ప్రభుత్వం రూ.3,243 కోట్లు మొక్కజొన్న కొనుగోలుకు కేటాయించినట్లు తెలిపారు. రైతులు విడతలవారీగా కొను గోలు కేంద్రా లకు వచ్చేలా అధికారులు కూపన్లు జారీ చేయా లన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ ఏర్పడకుండా చూడాలని పేర్కొ న్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లా డుతూ... రైతుల కోసమే సీఎం కేసీఆర్ తప న అన్నారు. ఎవ్వరికి కూడా ఇబ్బందులు రాకుండా ఎక్కడికక్కడే కొనుగోలు చేస్తామ న్నారు. యాసంగి ధాన్యాన్ని రైతుల నుంచి కూపన్ పద్ధతిన కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అధికా రులు వరంగల్ రూరల్ జిల్లాలో ప్రణాళిక రూపొందిస్తున్నారు. పంట చేతికొచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లేలా రైతులకు కూపన్లు అందజేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుత యాసంగి సీజన్‌లో కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్య పెంచాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారని అన్నారు.

చరిత్రలో నేటినిజం

కం॥ వేనోళ్లడొడ-ఘనవే
జోసి ఢిగా పేరుగాంచిన శూరవశేఖ్రాన్
"మోనెక్షా"సు పలంచుచు
నా నతులందించుచుంటి నయుగుడనుచున్॥

(ఏప్రిల్ 3 కెప్టెన్ మానెక్ షా జయంతి..)

-రాధశ్రీ
సెల్: 9494481210

భద్రాచలంలో అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం

పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి
కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి పువ్వాడ, రమణాచారి
ఎంపి,ఎమ్మెల్యేలు హాజరు... మామూలు భక్తులకు మినహాయింపు

భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు

భద్రాచలం,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి క్షేత్రంలో శ్రీరామనవమి సందర్భంగాశ్రీసీతారామచంద్ర స్వామి కళ్యాణ వేడుకలు వేదోక్తంగా జరిగాయి. స్వామి కళ్యాణానికి భక్తుల రాకను నిషేధించినా వేడుకలు మాత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆచార వ్యవహారాలకు ఎక్కడా లోపం రాకుండా అర్చకస్వాములు కార్యక్రమాన్ని నిర్వహించారు. కరోనా వైరస్ నేపథ్యంలో లాక్‌డౌన్ కారణంగా నిరాడంబరంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణ వేడుకలు జరిపించారు. భక్తులు లేకుండానే రాములవారి కళ్యాణం జరగడం ఇదే ప్రథమం కావడం విశేషం. మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, పువ్వాడ అజయ్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణం సందర్భంగా స్వామి వారికి తెలంగాణ ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేశారు .దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి , రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ . ప్రభుత్వ సలహాదారులు కెవి రమణ చారి , జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య , ఎంపీ కవిత , ఎమ్మెల్యే పొందెం వీరయ్య దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అయితే భద్రాద్రిలో తొలిసారి భక్తులు లేకుండానే రామయ్య కళ్యాణం జరుగ డం మాత్రం ఇదే ప్రథమం. ఏటా శ్రీరామనవమి సందర్భంగా లక్షకు తగ్గకుండా భద్రాద్రి రామయ్య కల్యాణానికి సాధారణంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. కరోనాతో దేశంలో లాక్‌డౌన్ నడుస్తున్నందున మిథిలా స్టేడియంలో ఆరుబయట నిర్వహించాల్సిన శ్రీరామనవమి వేడుకలను రద్దు చేసింది.

ఆలయ ప్రాంగణంలోనే ప్రాకార మండపంలో వేడుకలు జరిపారు. ల్యాణం అనంతరం శ్రీరామనవమి మరుసటి రోజున ఆగమశాస్త్రం ప్రకారం పట్టాభిషేకం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ పట్టాభిషేకం కూడా ప్రాకార మండపంలోనే నిర్వహిస్తారు. కరోనా వ్యాప్తి సందర్భంగా ప్రభుత్వం శ్రీరామనవమి వేడుకలను రద్దు చేసిందని ఎండోమెంట్ కమిషనర్ అనిల్‌కుమార్ తెలిపారు. కేవలం 30 నుంచి 40 మందితో ఆలయ ప్రాంగణంలోనే సీతారాముల కల్యాణం నిర్వహించారు.

భక్తులకు అనుమతి లేదని ఆయన తెలిపారు. భక్తుల సౌకర్యార్థం టీవీల్లో ప్రత్యక్ష ప్రసారాలు కల్పించడంతో ఎవరి ఇంట్లో వారే కల్యాణం వీక్షించగలిగారు. లాక్‌డౌన్ ముగిశాక తలంబ్రాలు భక్తులకు విక్రయానికి పెడతామని, ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకుంటే కొరియర్ ద్వారా పంపిస్తామని తెలిపారు. భద్రాచలంలో కరోనా లాక్‌డౌన్ ఆంక్షలు కొనసాగుతాయని ఏఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. ఆలయానికి వచ్చే అన్ని మార్గాలను మూసివేశామన్నారు. వాహనాలతో రోడ్లపైకి వస్తే కేసులు నమోదు చేస్తామని, వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రజలు ఎవరింట్లో వారు పూజ చేసుకోవాలని కోరారు. శ్రీరామనవమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ తమిళిసై, సిఎం కెసిఆర్‌లు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. కరోనాపై గెలిచే శక్తిని శ్రీరాముడు మానవాళికి ప్రసాదించాలని ఆకాంక్షించారు.

వైద్యులపై దాడి ఘటనపై ప్రభుత్వం సీరియస్

గాంధీలో అదనపు బలగాల మొహరింపు
దాడి చేసిన వారిపై పోలీసుల కేసు నమోదు
ఇలాంటి ఘటనలు ఉపేక్షించేది లేదన్న మంత్రి కెటిఆర్
స్వయంగా సందర్శించి వైద్యులకు భరోసా ఇచ్చిన తలసాని

హైదరాబాద్,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో వైద్యులపై జరిగిన దాడిని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీంతో గాంధీలో అదనపు బలగాలను మొహరించారు. వైద్యులపై దాడిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని మంత్రులు తెలిపారు. ఈ మేరకు డిజిపి ఆదేవాలతో ప్రత్యేక పోలీస్ బలగాలు గాంధీకి చేరుకున్నాయి. వైద్యులకు అండగా ఉంటామని మంత్రులు హామీ ఇచ్చారు. గాంధీలో దాడి ఘటనను పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఖండించారు. అదేవిధంగా నిజామాబాద్‌లో వైద్య సిబ్బందిని అడ్డుకోవడాన్ని కూడా తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ట్విటర్ ద్వారా స్పష్టం చేశారు. విపత్కర పరిస్థితుల్లో వైద్య సేవలందిస్తున్న సిబ్బందిపై ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని క్షమించేది లేదు.. వారు సమాజానికి భారం. తెలంగాణ ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తోందని పేర్కొన్నారు. ఇలాంటి వారి వల్ల ఇతరులకు కూడా ఎంతో ప్రమాదముందని అభిప్రాయపడ్డారు. గాంధీ ఆస్పత్రిలో వైద్యులపై జరిగిన దాడి హేయమైన చర్య అని, వైద్యులపై ఎవరైన దాడి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. గురువారం మంత్రి తలసాని గాంధీ ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యులతో మాట్లాడారు. వారికి అన్‌ఇనవిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డాక్టర్లు తమ ప్రాణాలను పణంగా పెట్టి వైద్యం అందిస్తున్నారని, అలాంటి వైద్యులపై దాడికి పాల్పడితే తీవ్రంగా పరిగణిస్తామన్నారు. ఈ ఘటనపై వైద్యులతో మాట్లాడామని, గాంధీలో ప్రత్యేకంగా పికెట్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలెవరూ ఇండ్ల నుంచి బయటకు రావొద్దన్నారు. మర్కజ్ ప్రాంతానికి వెళ్లి వచ్చిన వారిని గుర్తించామని, ఇంకా ఎవరైనా ఉంటే స్వచ్ఛందంగా ఆస్పత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని మంత్రి తలసాని కోరారు. మరోవైపు వైద్యులపై దాడిని పోలీస్ శాఖ సీరియస్ తీసుకుంది. కుత్బుల్లాపూర్ చెందిన నలుగురిపై చిలకలగూడ పిఎస్‌లో కేసు నమోదు చేశారు. దాడిచేసిన పేషెంట్‌తో సహా మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. వైద్యులపై దాడి నేపథ్యంలో గాంధీ ఆస్పత్రిలో పోలీసులు భద్రత పెంచారు.

వైద్యులపై ఎవరైనా దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంత్రి నేడు నగరంలోని గాంధీ ఆస్పత్రిని సందర్శించారు. దాడి ఘటనపై వైద్యులతో మాట్లాడారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... వైద్యులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు.

గాంధీ ఆస్పత్రి వైద్యులకు భరోసా కల్పించినట్లు తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో ప్రత్యేకంగా పికెట్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అంతకుక్రితం ఆదర్శనగర్‌లో పేదలకు మంత్రి నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. రేషన్ కార్డులు లేని పేదలకు సరుకులను పంపిణీ చేశారు. విపత్కర పరిస్థితుల్లో చాలామంది దాతలు ముందుకొస్తున్నారన్నారు.

కరోనా మహమ్మారికి మరో గాయకుడు బలి

గ్రామీ అవార్డు గ్రహిత ఆడమ్ ప్లెసింగర్ కన్నుమూత

న్యూఢిల్లీ,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారికి చిన్న పెద్ద అనే భేదం లేకుండా అజాగ్రత్తగా ఉన్న వారిని కాటేస్తుంది. ఇప్పటికే పలువురు సినీ సెలబ్రిటీలు మృత్యువాత పడగా తాజాగా ప్రముఖ రచయిత, గాయకుడు, గ్రామీ, ఎమ్మీ అవార్డు గ్రహిత ఆడమ్ ప్లెసింగర్(52) కన్నుమూశారు. ఆయన మరణించిన విషయాన్ని టామ్ హాంక్స్ తన ట్విట్టర్ ద్వారా తెలిపారు. 'ఆడమ్ ప్లెసింగర్ లేకుండా ప్లేటోన్ ఉండదు. అతడు కోవిడ్-19 చేతిలో ఓడిపోయాడు. ఇది విచారకర రోజు'అంటూ తన ట్వీట్‌లో తెలిపాడు. ఆడమ్ మృతికి ప్రముఖులు సంతాపం తెలిపారు. పాప్ రాక్‌బాండ్ ఫౌంటైన్స్ ఆఫ్ వేన్ సహ వ్యవస్థాపకుడుగా ఉన్న ఆడమ్ ప్లెసింగర్ 1995లో న్యూయార్క్‌లో ఫౌంటైన్స్ ఆఫ్ వేన్ అనే రాక్ బ్యాండ్‌ను స్థాపించారు. ఇక హాంక్స్ చిత్రం దట్ ధింగ్ యుడు అనే చిత్రానికి పాటల రచయితగా పని చేయగా, ఈ చిత్రానికి గాను గో÷-డలెన్ గ్లోబ్ అవార్డుని సొంతం చేసుకున్నారు. 2009 లో 'ఎ కోల్డర్ట్ క్రిస్మస్'కి ఆడమ్ గ్రామి అవార్డు దక్కించుకున్నారు.

ముంబై ధారావిలో పారిశుద్ధ్య కార్మికుడి మృతి

హర్యానాలో తొలి కరోనా మరణం నమోదు
భారత్‌లో పెరుగుతున్న కేసుల సంఖ్య

ముంబై,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): ఆసియా ఖండంలోనే అతిపెద్ద మురికివాడగా పేరొందిన ముంబై ధారావీ మురికివాడలో బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు కరోనా వైరస్ తో గురువారం మరణించాడు. ముంబై నగరంలోని వర్లీ ప్రాంతానికి చెందిన 52 ఏళ్ల పారిశుద్ధ్య కార్మికుడు ధారావీ మురికివాడలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసేవాడు. ధారవీ మురికివాడలో పారిశుద్ధ్య కార్మికుడు కరోనా వైరస్ వల్ల మరణించడంతో ఈ మురికివాడలో కరోనా మృతుల సంఖ్య రెండుకు పెరిగింది. దీంతో మున్సిపల్ అధికారులు జనసమ్మర్ధం అధికంగా ఉన్న ధారావీ మురికివాడకు సీలు వేసి ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నారు. భారత్‌లోనూ వేగంగా కరోనా మహమ్మారి వ్యాప్తిచెందుతుంది. పాజిటివ్ కేసుల సంఖ్య రెండు వేలు దాటింది. కాగా హరియాణా రాష్ట్రంలో తొలి కరోనా మరణం నమోదయింది. అంబాలాలో కరోనాతో 67 ఏండ్ల వ్యక్తి మృతిచెందాడు. మహారాష్ట్రంలో కొత్తగా మరో మూడు కరోనా పాజిటవ్ కేసులు నమోదయ్యాయి. దీంతో మహారాష్ట్రలో 338కి బాధితుల సంఖ్య చేరింది.

కరోనా మహమ్మారితో మహారాష్ట్ర వణికిపోతోంది. కరోనా పాజిటివ్ కేసుల్లో దేశంలోనే మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉంది. 335కు పైగా పాజిటివ్ కేసులు నమోదు కాగా, 16 మంది ప్రాణాలు కోల్పోయారు. ముంబయిలోని ధారవి స్లమ్ ఏరియాలో కరోనా వైరస్‌తో ఓ వ్యక్తి మృతి చెందడం... ఆసియాలోనే ఇది అతిపెద్ద స్లమ్ ఏరియా కావడంతో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ధారవిలో నివసిస్తున్న ఓ వ్యక్తి కరోనా అనుమానిత లక్షణాలతో బుధవారం సాయంత్రం సియాన్ ఆస్పత్రిలో చేరాడు. ఆ తర్వాత చనిపోయాడు. ఈ వ్యక్తి నివాసముంటున్న భవనాన్ని అధికారులు సీజ్ చేసినట్లు సమాచారం. ఈ భవనంలో ఉంటున్న మిగతా ఏడు కుటుంబాలను హోం క్వారంటైన్‌లో ఉంచారు. వీరందరికి కరోనా టెస్టులు నిర్వహించనున్నారు. దారవి స్లమ్ ఏరియాలో 10 లక్షల మంది ఉంటున్నారు. ఓ వ్యక్తి కరోనా వైరస్‌తో చనిపోవడంతో.. మిగతా వారంతా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. 10 లక్షల మందిలో ఎంత మందికి కరోనా సోకిందో అర్థం కావడం లేదని ఆందోళన చెందుతున్నారు. మహారాష్ట్రలో గడిచిన 24 గంటల్లో 59 పాజిటివ్ కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. జస్‌లోక్ ఆస్పత్రిలోని ఔట్ పేషెంట్ విభాగంలో పని చేస్తున్న ఇద్దరు నర్సులకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ఆ ఆస్పత్రిని మూసివేశారు.

అటు కర్ణాటకలో కొత్తగా నమోదైన 11 కేసుల్లో ఢిల్లీ ప్రార్థనలకు వెళ్లివచ్చిన వారే కావడం విశేషం. వీరంతా బీదర్ జిల్లాకు చెందిన వారు. కర్ణాటకలో కరోనా కేసుల సంఖ్య 121కి చేరింది. రాజస్థాన్‌లో కొత్తగా 9, మొత్తం 129, ఇక మధ్యప్రదేశ్‌లో మరొకరు మృతిచెందారు. ఇందోర్‌లో 65 ఏండ్ల వృద్ధురాలు మరణించింది. దీంతో మధ్యప్రదేశ్‌లో మరణాల సంఖ్య 7కి చేరుకుంది. ఇక గుజరాత్‌లోని వడోదరలో 52 ఏండ్ల వ్యక్తి కరోనాతో మృతి చెందాడు. గుజరాత్‌లో మృతిచెందినవారి సంఖ్య 7కి చేరింది.

"దాశరథీ" కరుణాపయోనిధీ..!!

నేటినిజం
శుక్రవారం 3-4-2020

శ్రీరాముడు లేని రామాయణాన్ని ఎలా వూహించలేమో అలాగే శ్రీరాముడు లేని భద్రాచలక్షేత్రాన్ని వూహించలేం. శ్రీరాముడు పుట్టక ముందు విష్ణువు. అవతారం అయిపోయాక తిరిగి శ్రీమహావిష్ణువవు అయ్యాడు. మధ్యలో సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రుడే! రామావతారం పూర్ణావతారమే. దేవతల ప్రార్థన ప్రకారం దశరథ పుత్రుడై వున్నప్పుడు, దైవంలాగా వుండా మనుష్యరూపంలో వుండాల్నా అన్న ప్రశ్నను దేవతలనే అడిగాడు నారాయణుడు. వారు చెప్పబోయేది తాను అప్పటికే నిశ్చయించుకున్నప్పటికీ, ఎదుటివారి గౌరవార్థం, వారి మనస్సును పరీక్షించేందుకు, ఆవిధంగా ప్రశ్నించడం రామావతారంలోని విశేష గుణం. అవతార పరిసమాప్తి వరకూ ఆయనది మనుష్యరూపమే. దేవతల క్షేమం కోరి శ్రీమహావిష్ణువు భూలోకంలో జన్మించేందుకు సంకల్పించాడు. శ్రీరాముడిగా, మానవుడి గా..త్రేతాయుగాంతంలో శ్రీమహాలక్ష్మీదేవితోనూ, ఇతర భాగవతోత్తములతోనూ శ్రీమన్నారా యణు డు, వైకుంఠంలో శిష్ట రక్షణ-దుష్ట శిక్షణ చేసేదెలా అని చర్చించడానికి కారణం రావణాసురుడనే రాక్షసుడు. శ్రీమన్నారాయణుడు, పూర్వ జన్మలో తనను ఆరాధించి, తన దగ్గర నుండి వరం పొందిన దశరథుడి కోరిక తీర్చడానికి, ఆయన కుమారులుగా, శ్రీరామ, భరత, లక్ష్మణ, శత్రుఘ్నుఅనే పేర్లతో అవతరించాడు. ఇది భగవత్ సంకల్పం. అలా పుట్టడంతోనే ఆయన నారాయణ అవతారం నుండి రామావతారానికి మారాడు. ఇక అప్పటినుండీ ఆయన శ్రీరాముడే. రామనారాయణుడు కాదు. వాస్తవానికి శ్రీరామావతారం అనుష్ఠానావతారం. భద్రాచలంలో కొలువై ఉన్నది శ్రీరామచంద్రుడేనని, జరగాల్సింది సీతారాముల కల్యాణమేనని అందరూ దీనిని సమర్థించి, దైవాపచారాన్ని ఖండించాలని కోరుతూ భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి పేరుతో ప్రత్యేక బ్లాగ్ ఏర్పాటు చేసి, దాని ద్వారా ఓటింగ్ నిర్వహిస్తోంది ఒక వర్గం. భద్రాద్రిలో కొలువై ఉన్నది రాముడా? రామనారాయణుడా? అనే అంశంపై బహిరంగ చర్చను నిర్వహించనున్నట్లు కూడా సమితి తెలిపింది. భద్రాచలక్షేత్రానికి పవిత్రమైన భక్తిగాథ ఆధారం. అలాగే రామాల యాల్లో భద్రాద్రి రామాలయానికి ప్రత్యేకస్థానం వుంది. చరిత్ర తెలిసిన ప్రతివారికీ ఈ దేవాలయంలో వున్నది శ్రీరామచంద్రుడే అన్న విషయం స్పష్టంగా అవగతవౌ తుంది. శ్రీరామచంద్రుడు వనవాసం చేసేటప్పుడు పర్వాతాకారంలో వున్న భద్రుడి శిలమీద కూర్చున్నాడు. ఆ సమయంలో మునివేషంలో వచ్చిన భద్రుడి కోరికమేరకు ఆయనకు శంఖ-చక్రాలు, ధనుర్భాణాలు, నాలుగు చేతులు ధరించి, సీతాలక్ష్మణసమేతుడై దర్శనం ఇచ్చాడని పురాణగాథ. ఆ తరువాత శ్రీరాముడు తన స్వస్వరూపంలో అక్కడే దేవతామూర్తిగా వుండి భక్తులకు దర్శనం ఇవ్వడానికి అంగీకరించాడు. వెంటనే రాముడు నిల్చిన శిల శ్రీ సీతా రామలక్ష్మణమూర్తులుగా రూపొందింది. పావన గోదావరీ నదీతీరాన భద్రుడి కొండమీద స్వయంభుగా ఉద్భవించిన మూర్తులే భద్రాచల శ్రీ సీతారామచంద్ర మూర్తులు. సందేహం లేదు. ఆ విగ్రహాలను సీతారామలక్ష్మణ విగ్రహాలుగా భావించి, దర్శించి, పూజించినవారిలో జగద్గురువు శంకరాచార్య స్వాములవారు కూడా వున్నారు. సీతారామలక్ష్మణులను సేవించిన జగద్గురువు "వామాంకస్థిత జానకీ.." శ్లోకం రచించారని చాలామంది అంటారు. అలా ఆ మూర్తిత్ర యాన్ని యథాతథంగా వర్ణిస్తూ ఆయన రచించిన ఆ శ్లోకం ఇప్పటికీ భద్రాచలంలో నిత్యానుసంధానంగా చదువుతున్నారు. రామదాసు రచించి, స్వయంగా పాడిన అనేక కీర్తనలో "దాశరథీ" అనో, లేక "కోదండరామా" అనో, శ్రీరాముడి గుణగణాలను ప్రశంసించాడు కానీ 'రామనారాయణుడు' అని ఎక్కడా ప్రస్తుతించలేదు. జైలులో వున్నప్పుడు పాడిన ప్రతి కీర్తనలోను ఆయన కీర్తనల నాయకుడు శ్రీరామచంద్రమూర్తే కానీ రామనా రాయణుడు కానే కాదు. "రామ, ఇదేమిరా? కలికుతురాయి నీకు పొలుపుగ చేయిస్తి రామచంద్రా, నీవు కులుకుచు తిరిగెద వేవరబ్బ సొమ్మని రామచంద్రా.." వంటి కీర్తనలన్నిటిలోనూ రామదాసు వేడుకున్నది, ప్రార్థించినది శ్రీరాముడినేకానీ రామనారాయణుడుని కాదు. ఏకైక కుమారుడు గంజిలోపడి మరణించినప్పుడు భక్తరామదాసు వాడిని బతికించమని ప్రార్థించింది కూడా శ్రీరామచంద్రుడినే. అలా ఈనాటికీ రామదాసు భక్తిగీతాలు భద్రాద్రిలో ప్రతిధ్వనిస్తున్నాయి.

ఖమ్మం ప్రజలను కలవరపెడుతున్న మర్కజ్

ఇంతకాలం భరోసాగా ఉన్నా..టెన్షన్

ఖమ్మం,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): ఖమ్మం జిల్లాలో ఇంత వరకూ కరోనా పాజిటివ్ కేసులు రాకపోవడంతో ఊపిరిపీల్చుకున్న జనానికి పి÷-పుడు కంటిమీద కునుకు లేకుండ ఆపోఇంది. కొందరు ఢిల్లీ వెళ్లి వచ్చిన వారికి పాజిటివ్ ఉందన్న విషయం ప్రచారం కావడంతో ప్రజల్లో టెన్షన్ పెడుతోంది. జిల్లా నుంచి మొత్తం 27 మంది ఢిల్లీ మర్కజ్ వెళ్లారని సమాచారం ఉంది. అయితే 26 మంది మాత్రమే వెళ్లారని జిల్లా ఆఫీసర్లు చెబుతున్నారు. వారిలో ఇంత వరకు 10 మందిని మాత్రమే ఖమ్మంలో ఏర్పాటు చేసిన ఐసోలేషన్ వార్డుకు తరలించగా, మిగిలిన వారి ఆచూకీ ఇంకా లభించలేదు. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన జాబితా ప్రకారం అందరినీ ఐసోలేషన్ సెంటర్లకు తరలించేందుకు ప్రయత్నించారు. కానీ కొంత మంది సమాచారం లభించక పోవడం కొంత కలవర పెడుతోంది. మరోవైపు జిల్లాలో బుధవారం వరకు విదేశాల నుంచి వచ్చిన 543 మందిని గుర్తించారు. వారిలో 525 మంది ప్రస్తుతం హోం క్వారంటైన్ లో ఉన్నారు. 18 మంది ప్రభుత్వ ఆధ్వర్యంలో స్పెషల్ క్వారంటైన్లో ఉన్నారు. 824 మంది గవర్నమెంట్హాస్పిటల్లో కరోనా అనుమానిత లక్షణాలతో ట్రీట్మెంట్ తీసుకున్నారు. 119 మంది ఇన్ పేషెంట్లుగా చేరి ట్రీట్మెంట్ పొందారు. 46 మంది మమత హాస్పిటల్లోని ఐసోలేషన్ వార్డులో ఉండగా, ఇప్పటి వరకు 111 మంది శాంపిల్స్ కలెక్ట్ చేసి టెస్టులకు పంపించారు. వారిలో 100 మందికి నెగిటివ్ రిపోర్టు రాగా, 11 మంది రిపోర్టులు రావాల్సి ఉందని డీఎంహెచ్వో మాలతి తెలిపారు. ప్రభుత్వం నుంచి అందిన సమాచారంతో ఆదివారం రోజే ముస్లిం మత పెద్దలను అధికారులు సంప్రదించారు. వారిచ్చిన సమాచారంతో ఢిల్లీ వెళ్లి వచ్చిన వారిని గుర్తించి 10 మందిని జిల్లా వైద్యశాఖ అధికారులు ఐసోలేషన్ వార్డుకు తరలించారు. మిగిలిన వారిలో ఇద్దరు హైదరాబాద్ లోని గాంధీ ఆస్పత్రిలో ప్రస్తుతం ఉన్నట్టు సమాచారం రాగా, మరొకరు హైదరాబాద్ లోని చెస్ట్ ఆస్పత్రిలో ఉన్నారు. మిగిలిన 13 మంది ఎక్కడ ఉన్నారనేది తెలియరాలేదు. దీంతో వారిని గుర్తించేందుకు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే వారిలో కొందరు హైదరాబాద్ లో సెటిల్ కావడంతో అక్కడే ఉన్నారని చెబుతున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ సహా, రాష్ట్ర వైద్య శాఖ ఆఫీసర్లకు జిల్లా ఆఫీసర్లు ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. కాగా వారు అక్కడే ఉన్నారా? లేదా? అనేది గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

కరోనాపై తాజా పరిస్థితులపై సిఎం సమీక్ష

వివిధ అంశాలపై ఆరా తీసిన ముఖ్యమంత్రి

భారీగా విరాళాలు అందచేత

హైదరాబాద్,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): కరోనా నేపథ్యంలో తాజా పరిస్థితులను ప్రగతి భవన్లో ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్షించారు. కరోనా కేసులు, లాక్డౌన్ తదితర సమస్యలపై ఆరా తీసారు. మంత్రి ఈటల రాజేందర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డితో సమీక్ష నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో కరోనా పరిస్థితులు, లాక్డౌన్ అమలు, ఇతర అంశాలపై సీఎం చర్చిస్తున్నారు. కరోనా వైరస్ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్న విషయం విదితమే. వైద్యారోగ్య శాఖ మంత్రి, అధికారులతో సీఎం కేసీఆర్ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి, పరిస్థితులను తెలుసుకుంటున్నారు. కరోనాను నియంత్రించేందుకు ప్రజలందరూ సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. దీంతో రాష్ట్ర ప్రజలు స్వీయ నియంత్రణలో ఉంటున్నారు. ఇదిలావుంటే సమావేశానికి హోం మంత్రి మెహమూద్ అలీకి అనుమతి నిరాకరించారు. లోపలికి అనుమతి లేదని ప్రగతి భవన్ సిబ్బంది చెప్పడంతో ఆయన వెనక్కు వెళ్లిపోయారు. అయితే డీజీపీ మహేందర్ రెడ్డికి అనుమతి ఉండటంతో సమావేశానికి అనుమతించారు. కరోనా నేపథ్యంలో ప్రగతి భవన్లో సమీక్షా సమావేశం జరిగింది.

భారీగా అందుతున్న విరాళాలు

కరోనా వైరస్ నివారణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న సహాయక చర్యల్లో భాగంగా సీఎం రిలీఫ్ ఫండ్ కు తమ వంతు సాయం అందిస్తున్నారు. అనేక మంది ప్రముఖులు, పలు సంస్థలు సీఎం సహాయనిధికి భారీగా విరాళాలు ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే బుధవారం భారీ ఎత్తున విరాళాలు అందించేందుకు ముందుకు వచ్చారు దాతలు. ఆసియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ రూ.50 లక్షల విరాళం అందించారు. ఎఐజి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ డివిఎస్ రాజు దీనికి సంబంధించిన చెక్కును ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కేసీఆర్కు అందించారు. అరబిందో ఫార్మా మొత్తం 11 కోట్ల విలువైన నగదు, శానిటైజర్లు, మందులు విరాళంగా అందించారు. రూ.7.5 కోట్ల నగదుకు సంబంధించిన చెక్కును అరబిందో ఫార్మా వైస్ చైర్మన్ నిత్యానందరెడ్డి, డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి సిఎంకు అందించారు. రూ.2.5 కోట్ల విలువైన శానిటైజర్లను, రూ.ఒక కోటి విలువైన మందులను రాష్ట్ర ప్రభుత్వానికి అందివ్వనున్నట్లు ప్రకటించారు. గ్లాండ్ ఫార్మా ఒక కోటి రూపాయలను విరాళంగా అందించారు.

దీనికి సంబంధించిన చెక్కును గ్లాండ్ ఫార్మా ఎండి శ్రీనివాస్ సాదు సిఎంకు అందించారు. నవభారత్ వెంచర్స్ రూ.2.5 కోట్ల విరాళం అందించారు. దీనికి సంబంధించిన చెక్కును సంస్థ చైర్మన్ డి.అశోక్, సిఇవో వి.విక్రం ప్రసాద్, ఇ.డి. నిఖిల్ సిఎంకు అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మద్యాహ్న భోజనం వండే కార్మికులు మొత్తం రూ.2.65 కోట్ల విరాళం అందించనున్నట్లు ప్రకటించారు. దీనికి సంబంధించిన కాన్సెంట్ లెటర్ ను మద్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హనుమాండ్లు సిఎంకు అందించారు. విరాళాలు అందించిన దాతలందరికీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు.

మహేశ్ బ్యాంక్ 50 లక్షల విరాళం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి మహేశ్ కో ఆపరేటివ్ బ్యాంక్ రూ. 50 లక్షలను విరాళంగా ప్రకటించింది. ఈ మొత్తాన్ని బ్యాంక్ ప్రతినిధులు చెక్కు రూపంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్రెడ్డిని కలిసి అందజేశారు. కరోనా వైరస్ నివారణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న సహాయక చర్యల కోసం తమ వంతు చేయూతను అందిస్తున్నట్లు బ్యాంకు ప్రతినిధులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కార్పోరేటర్లు ప్రజాసేవకు రావాలి: మంత్రి తలసాని

హైదరాబాద్,ఏప్రిల్2ర్ఎన్ఎ): ధరల నియంత్రణపై అధికారులు నిరంతర పర్యవేక్షణ జరపాలని మంత్రి తలసాని శ్రీనివాస్యాదవ్ ఆదేశించారు. గ్రేటర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో తలసాని టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కరోనా నియంత్రణకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందని, ప్రజలందరూ లాక్డౌన్ పాటించాలని, అత్యవసరమైతేనే బయటికి రావాలని సూచించారు. మార్కెట్కు వెళ్లినప్పుడు దూరం పాటించాలని హితవుపలికారు. వలస కార్మికులందరికీ బియ్యం, నగదు అందేలా చూడాలన్నారు. ఢిల్లీ ప్రార్థనలకు వెళ్లి వచ్చిన వారిని క్వారంటైన్కు తరలించాలని శ్రీనివాస్యాదవ్ ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

వైద్యులు కూడా లాఠీ పట్టుకునే పరిస్థితి రావద్దు !

హైదరాబాద్,ఏప్రిల్ 2:కరోనాపై యుద్ధం చేస్తున్న వారికి మద్దతుగా మనం నిలవాల్సిన సమయమిది. వారి డ్యూటీకి విఘాతం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా ప్రజలదే. పోలీసులకు లాఠీలు ఉంటాయి. విధి నిర్వహణలో వారు తమ లాఠీలకు పనిచెబుతారు. లాక్డౌన్ నేపథ్యంలో ఇటీవల అనేక సందర్భాల్లో..అంటే ప్రతినిత్యం ఎక్కడో ఓ చోట తమ విద్యుక్త ధర్మంలో భాగంగా వాటికి పనిచెబుతూనే ఉన్నారు. ఈ విసయంలో వారు చిత్తశుద్ధితో చేస్తున్న విధులను అభినందించాల్సిందే. ఇక తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడడానికి చేస్తున్న పోరాటంలో వైద్యులు అసలిపోతున్నారు. అయినా బడలికను లెక్క చేయకుండా... ప్రాణాపాయం కూడా లెక్కచేయకుండా రోగులను కాపాడుతున్నారు. కరోనా మహమ్మారిని లెక్కచేయ కుండా వైద్యం చేస్తున్న వైద్యులపై దాడి చేయడం క్షంతవ్యం కాదు. గాంధీ ఆస్పత్రిలో కొందరు మూర్ఖులు వైద్యులపై దాడి చేయడం నిజంగా అమానుషం. వారే కనుక వైద్యం చేయమని బీష్మించుకుంటే ప్రజల గతేం కాను. కరోనా బాధితుడు ఒకరు బుధవారం సాయంత్రం మరణించడంతో గాంధీ ఆస్పత్రిలో బుధవారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. కరోనా బాధితుడి మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ అతడి బంధువులు డ్యూటీలో ఉన్న జూనియర్ డాక్టర్లపై దాడికి దిగారు. కిటికీ అద్దాలు ధ్వంసం చేశారు. అడ్డుకోబోయిన సెక్యూరిటీ సిబ్బందిపైనా దాడి చేశారు. అతడు బాత్రూమ్లో జారి పడటం వల్లే మృతిచెందాడని తాము చెప్పినప్పటికీ వారు వినకుండా దాడికి దిగారని ఆస్పత్రి వర్గాలు పేర్కొంటున్నా వినకుండా మూర్ఖత్వాన్ఇన ప్రదర్శించారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే మృతుడితోపాటు దాడి చేసిన వారికి కూడా కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. ఢిల్లీ మర్కజ్ నుంచి వచ్చిన హైదరాబాద్ కుత్బుల్లాపూర్కు చెందిన వ్యక్తి (56) కరోనా లక్షణాలతో బాధపడుతుండటంతో చికిత్స కోసం వారం రోజుల క్రితం గాంధీ ఆస్పత్రి ఐసీయూ ఐసోలేషన్ వార్డుకు తరలించారు. అతడితోపాటు సోదరుడు సహా మరో ఇద్దరు కుటుంబ సభ్యులు కూడా ఇదే ఆస్పత్రిలో చేరారు. వీరందకీ వైద్యులు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయగా కరోనా పాజిటివ్ తేలింది. మొదట చేరిన వ్యక్తి (56) ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమం గా ఉంది. దీంతో వైద్యులు ఎప్పటికప్పుడు ఆయన ఆరోగ్యపరిస్థితి గురించి అతడి బంధువులకు వివరిస్తూనే ఉన్నారు. బుధవారం సాయంత్రం 7 గంటల సమయంలో బాధితుడు ఒక్కరే ఐసోలేషన్ వార్డులోని బాత్రూమ్కు వెళ్లాడు. ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి మృతి చెందారు. డ్యూటీలో ఉన్న వైద్యులు ఇదే అంశాన్ని అక్కడే ఉన్న మృతుడి సోదరుడు, ఇతర బంధువులకు వివరించారు. వారు ఇదేమీ పట్టించుకోకుండా వైద్యుల నిర్లక్ష్యం వల్లే బాధితుడు చనిపోయాడని ఆగ్రహించి, విధి నిర్వహణలో ఉన్న రెసిడెంట్ డాక్టర్ వేణు, డాక్టర్ వికాస్లపై దాడికి పాల్పడ్డారు. అడ్డుకోబోయిన సెక్యూరిటీ సిబ్బందిపై కూడా దాడి చేశారు. ఐసోలేషన్ వార్డులోని కిటికీ అద్దాలు ధ్వంసం చేశారు. కుర్చీలు, ఇతర ఫర్నిచర్ను చెల్లాచెదురు చేశారు. ఐసోలేషన్ వార్డులో వైద్యులపై రోగి తరపు బంధువులు దాడికి దిగటంతో ఐసీయూ, ఐసోలేషన్ వార్డుల్లో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సులు, ఇతర సి బ్బంది భయంతో పరుగులు తీశారు. కొంతసేపు ఏం జరుగుతుందో తెలియక తీవ్ర అయోమయానికి గురయ్యారు. తోటి రోగులు కూడా ఇబ్బంది పడాల్సి వచ్చింది. వైద్య సిబ్బందిపై దాడి చేస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ మహేందర్ రెడ్డి తెలిపారు. గాంధీ ఆసుపత్రిలో వైద్యులపై కరోనా రోగులు చేసిన దాడిని ఆయన ఖండించారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వైద్యులు, పారామెడికల్ సిబ్బందిపై దాడులకు దిగితే ఉపేక్షించ బోమన్నారు. కరోనాకు చికిత్స అందిస్తున్న వైద్య సిబ్బందికి భద్రత మరింత కట్టుదిట్టం చేస్తామన్నారు. ఈ

మేరకు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని హైదరాబాద్ కమిషనర్కు ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. స్పత్రుల్లో విధులు నిర్వహి స్తున్న సిబ్బందిపై దాడులకు పాల్ప డితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించ బోమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ హెచ్చరించారు. వైద్యులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని స్పష్టంచేశారు. వైద్యులకు ప్రభుత్వం అన్ని విధా లుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గాంధీ ఆస్పత్రిలో దాడి ఘటన నేపథ్యంలో ఆ ఆస్పత్రి సెక్యూరిటీ ఇన్చార్జిగా అదనపు డీసీపీ ఏ.భాస్కర్ను నియమిస్తూ నగర పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. నిజంగా ఓ వైపు ప్రాణాలకు తెగించి ప్రాణాలు కాపాడేందుకు పోరాడుతున్న వైద్యులపై దాడికి తెగబడడం ఎంతవరకు సమంజసం. ఇలా చేస్తే మిగతా పేషంట్లకు వైద్యం దక్కుతుందా అన్నది గమనించాలి. చికిత్స చేస్తున్న వైద్యులకు రక్షణ కల్పించాలి. ఎంతటి రక్షణ అంటే వారిపై ఈగవాలకుండా చూసుకోవాలి. వారి ఎవరు కూడా భౌతికంగా దాడి చేయకుండా చూడాలి. లేదా వారికి లాఠీపట్టే అనుమతి ఇవ్వాలి. ఎందుకంటే ఇక్కడితో ఇది ముగియలేదు. ఎందాకపోతుందో కూడా తెలియదు. కరోనా మరణాలు ఇంకా ఎన్ని జరుగు తాయో తెలియదు. ఇలాంటి ఘటనలు జరగవని కూడా చెప్పలేం.అందుకే ఇక్కడ వైద్యులకు పూర్తి రక్షణ కావాలి. వారికి భరోసా ఇవ్వాలి. గాందీ ఆస్పత్రి అనే కాకుండా కరోనా వైద్యం అందుతున్న అన్ని ఆస్పత్రుల్లో గట్టి రక్షణ ఏర్పాటు చేయాలి. అప్పుడే వైద్యులు భయం లేకుండా చికిత్సలు చేయగలరు. ఆస్పత్రుల్లో రోణ చర్యలను మెరుగు పర్చాలి. వైద్యులు, వైద్య సిబ్బందిపై ఎక్కడ,ఎప్పుడు దాడి చేసినా కఠినంగా శిక్షించాలి.

విజృంభిస్తున్న కరోనా మహమ్మారి

సామాజిక దూరం పాటించాల్సిందే

అదేపనిగా వీధుల్లో పడి తిరగవద్దు

హెచ్చరిస్తున్న వైద్యులు, నిపుణులు

హైదరాబాద్,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): కరోనా రోజురోజుకూ విజృంభిస్తున్న నేపథ్యంలో కఠినంగా నిబంధనలు పాటించాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఒక్కసారి అంటుకుంటే అంతే సంగతులని అంటున్నారు. సామాజిక దూరం పాటించడం, ఇంటి నుంచి బయటకు రాకుండా ఉండటం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, దగ్గు, జలుబు, జ్వరం, శ్వాస పీల్చడం కష్టంగా ఉన్నవారు వెంటనే డాక్టర్ను సంప్రదించడం తప్పనిసరిగా చేయాల్సిందే. చేతులు శుభ్రం చేసుకోవడానికి ఇతర దేశాలు బహిరంగ ప్రదేశాల్లో సైతం నీళ్లు, సబ్బు సదుపాయం కల్పించాయి.

ఇకపోతే కరోనా సోకితే తగిన స్థాయిలో వైద్యం అందడం కూడా కష్టమే. మన దగ్గర టెస్ట్లు చేయడానికి తగిన స్థాయిలో కిట్స్ లేవు. పూణెళి మైలా డిస్నవరీ వైరాలజిస్టు మినాల్ దఖావే భోశాలీ బృందం ఆరు వారాల వ్యవధిలో టెస్టింగ్ కిట్ రూపొందించారు. ఒక్కొక్క కిట్ ధర రూ.1200. అదే విదేశీ కిట్ రూ.4,500 ఉంది. ఆ కిట్తో ఏడు గంటల తరువాత వచ్చే రిజల్ట్ మన కిట్తో రెండున్నర గంటల్లోనే వచ్చేస్తుంది. ఇప్పటికీ టెస్టులు కేటాయించింది. ఇప్పటికైనా ప్రభుత్వం ఎవరికైతే జ్వరం ఉందో అటువంటి వారికి అప్రమత్తమై, సత్వర ఏర్పాట్లు చేస్తే మరింత మాత్రమే నిర్వహిస్తున్నారు. ఇంక్యుబేషన్ ప్రమాదపుటంచుకు చేరే ముప్పు తప్పుతుంది. పీరియడ్ పద్నాలుగు రోజులు అని తెలుసు కాబట్టి.. విదేశాల నుంచి వచ్చేవారందర్నీ ఉన్న వారిలో 99 శాతం ఎటువంటి విమానాశ్రయాల్లోనే ఆపి, క్వారెంటైన్లో ఉంచి, తరువాత మళ్లీ టెస్ట్ చేయడంలాంటి కొరియాలో ప్రతి ఒక్కరికీ టెస్ట్లు చేశారు. జాగ్రత్తలు తీసుకుంటే.. మనకు దేశం జాగ్రత్తలు తీసుకున్నారు. క్యూబా, లాక్డౌన్ చేయాల్సిన పరిస్థితి వచ్చేది కాదు. ఇప్పుడైనా లాక్డౌన్ ప్రకటించకముందు ఇటలీ, స్పెయిన్ దేశాల్లోని జనాభాలో 20 వచ్చినవారిని గుర్తించి, వారి సరౌండింగ్స్లో శాతం మంది వృద్ధులున్నారు. వీరికి ప్రతి ఒక్కరికీ టెస్ట్లు చేస్తే.. మరికొన్ని కేసులు రోగనిరోధక శక్తి తక్కువ. అంతేకాక బయటపడే అవకాశం ఉంది. ముక్కుకు, పరిస్థితిపై అలసత్వం వహించారు. అందుకే నోటికి రెండు రకాల టెస్ట్లు చేయాల్సి ఉ అక్కడ మరణాల రేటు దారుణంగా మారింది. న్యూయార్క్ లో 30 వేల వెంటిలేటర్లు అవసరమైతే నాలుగు వేలు మాత్రమే ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అమెరికా జిడిపిలో పది శాతం వైద్యరంగానికి కేటాయించింది. అయినా ప్రస్తుతం వెంటిలేటర్లు, మాస్కులు, గ్లౌజ్లు ఏర్పాటు చేయలేని స్థితిలో ఉంది. విధి నిర్వహణలో డాక్టర్లు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా... కొన్ని సందర్భాల్లో ప్రమాదం పొంచి ఉంటుంది. అనుక్షణం అప్రమత్తంగానే ఉండాలి. ప్రభుత్వం వైద్యరంగ నిపుణులతో చర్చించి, వారి సూచనలు తీసుకుని సత్వర నిర్ణయాలు, చర్యలు చేపట్టాలి. జనాన్ని ఇళ్లలో నుంచి బయటికి రాకుండా ఆపడం మొదటి రెండు రోజులూ చాలా ఇబ్బంది అయ్యింది. మేము ఇటు వస్తుంటే...అటు పారిపోయేవాళ్లు. రోజువారీ కూలీలు, బళ్ల మీద అమ్ముకునే వాళ్లు వీధుల్లోనే తిరుగుతున్నారు. దానికి తగ్గట్టు ప్రజలు, ప్రభుత్వాల సహకారం ఉంటే శ్రమను మించిన సంతృప్తి ఉంటుంది. జనంతో కూడిన రైతు బజార్లు, దుకాణాలు, ఇతర ప్రాంతాలకు వెళ్లి కరోనాను కోరి తెచ్చుకోవద్దని హెచ్చరిస్తున్నారు.

కరీంనగర్లో పేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్లో మరింత హై అలర్ట్

రోడ్లపైకి జనం రాకుండా కఠిన చర్యలు

పరిస్థితిని సమీక్షించిన మంత్రి గంగుల

కరీంనగర్,ఏప్రిల్2(నేటినిజం ప్రతినిది): కరీంనగర్లో హై అలర్ట్ కొనసాగుతోంది. కరీంనగర్ లో పర్యటించిన 10 మంది ఇండోనేషియా వ్యక్తులతో పాటు మరో ముగ్గురికి కరోనా వైరస్ సోకిందని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఆయన వివిధ ప్రాంతాల్లో బుధవారం పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా గంగుల మీడియాతో మాట్లాడుతూ 13 మందితో కలిసిన 80 నుంచి 90 మందిని క్వారంటైన్ చేశామన్నారు. ఎక్కడికక్కడ అనుమానితులను కట్టడి చేశామని వివరించారు. ప్రజలు సహకరిస్తే వైరస్ ప్రబలకుండా చూసుకోవచ్చని, ప్రజలు ప్రభుత్వ సూచనలు పాటిస్తూ ఇంట్లోనే ఉండాలని గంగూల సూచించారు.

ఇండోనేషియా వాసులతోపాటు ఈ కుటుంబంతో సన్నిహితంగా మెలిగిన వారిని గుర్తించేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామని చెప్పారు. వీరితో సన్నిహితంగా ఉన్నవారందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. నగర ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరూ సామాజిక దూరం పాటించాలని సూచించారు. ముకరంపురలో ఉన్నవారందరూ తమకు ఎలాంటి లక్షణాలున్నా వెంటనే వైద్యాధికారులు, అధికారులను సంప్రదించాలని కోరారు. జిల్లాలో క్వారంటైన్లో ఉన్న వారందరికీ మరోసారి వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాతే ఇళ్లకు పంపిస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్లో రికార్డు స్థాయిలో 105 మందికి టెస్టులు చేయించామని, రాష్ట్రంలో ఈ స్థాయిలో టెస్టులు చేసిన ప్రాంతం మనదేనని తెలిపారు.

దినసరి కూలీలకు 12 కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నామని, వలస కూలీలకు కూడా బియ్యం అందిస్తున్నామని అన్నారు. బియ్యం పంపిణీకి ప్రభుత్వం రూ.1100 కోట్లు కేటాయించిందని, వరి పంట కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, రైతులంతా టోకెన్ షెడ్యూల్ ప్రకారమే ధాన్యం తీసుకురావాలని సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద శానిటైజేషన్ చర్యలుంటాయని, రైసు మిల్లుల్లో లేబర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో కరీంనగర్లో కర్ఫ్యూను రాత్రి మరింత కఠినంగా అమలు చేస్తామని సీపీ కమలాసన్రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమయంలో రోడ్లపై కనబడితే కేసులు పెడుతామని చెప్పారు. తమకున్న సమాచారం మేరకు పాజిటివ్ వచ్చిన వ్యక్తి చాలా మందితో తిరిగారని, వారందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించ

బర్మా మత్ ప్రచారకులతో కరోనా కలకలం

అందరినీ గుర్తించి పట్టుకున్న పోలీసులు
క్వారకంటైన్‌కు తరలించి చికిత్సలు
అయినా ప్రజల్లో వీడని భయాందోళనలు

నల్లగొండ,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): ఉమ్మడి జిల్లాలో తొలిసారిగా కరోనా పాజిటివ్ కేసులు 6 నమోదు అయ్యాయి. నల్లగొండలో ఐదుగురికి, మిర్యాలగూడలో ఓ మహిళకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ కొండల్ రావు తెలిపారు. ఈ ఆరుగురు మర్కజ్ భవన్‌లో మత ప్రార్థనలకు వెళ్లొచ్చిన వారేనని ఆయన చెప్పారు. వీరిని చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఫీవర్ ఆస్పత్రికి తరలించారు. ఇక వీరి కుటుంబ సభ్యులను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి క్వారంటైన్‌కు తరలించినట్లు డీఎంహెచ్‌వో పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల నమూనాలను కూడా సేకరించి గాంధీ ఆస్పత్రికి పంపిస్తామన్నారు. పాజిటివ్ కేసులు నమోదైన వ్యక్తులతో సన్నిహితంగా ఉన్నవారిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. అయితే ఢిల్లీకి వెళ్లొచ్చిన వారిలో మరో ఆరుగురి రిపోర్టు రావాల్సి ఉందన్నారు డీఎంహెచ్‌వో. జిల్లా ప్రజలందరూ స్వీయ నియంత్రణ పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వైద్య సిబ్బంది కూడా తగు జాగ్రత్తలతో విధులు నిర్వర్తించాలని డాక్టర్ కొండల్ రావు సూచించారు. మరోవైపు నల్లగొండలో 17మంది బర్మా దేశీయులను మంగళవారం రాత్రి పోలీసులు గుర్తించారు. వీరంతా మార్చి 17న నల్లగొండకు మత ప్రచార నిమిత్తం వచ్చారు. వీరిని కరోనా పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. వీరి కరోనా పరీక్షల రిపోర్ట్ కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లాకు విదేశాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు తమ సమాచా రాన్ని వెల్లడించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. వైరస్ వ్యాధి నిరోధానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. జిల్లా అధికార యంత్రాంగం ఈ పనుల్లో పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉంది. కరోనా వైరస్ వ్యాప్తి చెందిన ప్రదేశాల్లో తిరిగి వచ్చిన వారు, లేదా కరోనా పీడితులతో కలిసి గడిపిన వారు తమకు తాముగా అధికారులకు సమాచారం అందించి పరీక్షలు జరిపించుకుని క్వారంటైన్‌కు వెళ్లకుండా గోప్యత పాటిస్తుండడం ఆందోళన కలిగిస్తోందని జిల్లా ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. వియత్నాం నుంచి వచ్చిన వారి గురించి, బర్మా నుంచి వచ్చిన వారి గురించిన సమాచారం స్థానిక ప్రజల నుంచి అందకపోవడాన్ని ఉదహరిస్తున్నారు. చివరకు ఢిల్లీలోని నిజాముద్దీన్‌కు వెళ్లి వచ్చిన వారు కూడా తమ 'ఐడెంటిటీ 'ని బయట పెట్టలేదని, పోలీసులే వారందరినీ గుర్తించారని చెబుతున్నారు. ఇతర దేశాల నుంచి వచ్చిన వారిగురించి, లేదా బయటి రాష్ట్రాలకు వెళ్లి వచ్చిన వారి గురించిన సమాచారం జిల్లా అధికారులకు తెలియజేయాలని కోరుతున్నారు. ÷జాముద్దీన్ మర్కజ్‌లో ప్రార్థనలకు నల్లగొండ నుంచి వెళ్లి వచ్చిన 44 మందికి ఎలాంటి కరోనా లక్షణాలు లేవు. వీరిని మంగళవారం జిల్లా కేంద్రం నుంచి వైద్య పరీక్షల కోసం హైదరాబాద్ తరలించారు. కాగా వీరికి కరోనా పరీక్షలు నిర్వహించగా నెగెటివ్‌గా రిపోర్ట్ వచ్చింది. వీరిని నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన క్వారంటైన్ సెంటర్‌లకు తరలించనున్నారు. అక్కడ కొద్ది రోజులపాటు పర్యవేక్షణలో ఉంచనున్నారు. విదేశాల నుంచి వచ్చిన వారు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, పరీక్షలు చేయించుకుని గృహ నిర్బంధంలోనే ఉండాలని పదేపదే కోరుతోంది. ప్రపంచ వ్యాప్తంగా కరోనా కరాళ నృత్యానికి వేలాది మంది బలవుతున్నారు. దేశంలో, రాష్ట్రంలో వ్యాధిని అరికట్టేందుకు చేస్తున్న హెచ్చరికలు కొందరి చెవికి ఎక్కడం లేదన్న అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది. జిల్లా పోలీసులు నల్లగొండలో మరికొందరు విదేశీయులను గుర్తించారు. జిల్లాలో మొదట వియత్నాం నుంచి మత ప్రచారానికి వచ్చిన పన్నెండు మంది, వారికి గైడ్‌లుగా వచ్చిన మరో ఇద్దరు.. వెరసి పధ్నాలుగు మంది గుట్టుచప్పుడు కాకుండా ఆయా ప్రార్థనా మందిరాల్లో తలదాచుకున్నారు. పోలీసు నిఘా విభాగం వీరిని గుర్తించి కరోనా వైరస్ పరీక్షల నిర్వహణకు హైదరాబాద్‌కు తరలించింది. ఈ సమయంలో జిల్లా ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. కాగా, వీరందరికీ పరీక్షల్లో నెగెటివ్ రిపోర్టు రావడంతో అటు అధికారులు, ఇటు జిల్లా ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వీరికి కరోనా లక్షణాలు లేకున్నా.. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో ఐసోలేషన్‌లోనే ఉంచి వైద్య సేవలు అందించారు. ఇది మరచిపోక ముందే.. ఢిల్లీలోని నిజాముద్దీన్‌లో జరిగిన సమావేశాలకు వెళ్లి వచ్చిన వారి ఉదంతం సంచలనం సృష్టించింది. వీరెవరూ తాము బయటి ప్రాంతాలకు వెళ్లివచ్చామని స్వచ్ఛందంగా ముందుకు రాలేదు. నిజాముద్దీన్‌లో సమావేశాలకు వెళ్లి వచ్చిన వారిలో హైదరాబాద్, ఇతర జిల్లాల్లో మొత్తంగా ఆరుగురు మృత్యువాత పడడంతో అసలు ఎవరెవరు నిజాముద్దీన్‌కు వెళ్లివచ్చారని పోలీసులు జల్లెడ పట్టారు. నల్లగొండ పట్టణం నుంచే ఏకంగా 44 మంది వెళ్లివచ్చారని గుర్తించి వారందరినీ అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌కు పరీక్షలకోసం పంపించారు. జిల్లా కేంద్రంలో మరో పదిహేడు మంది బర్మా దేశస్తులు ఉన్నారని తేలడం సంచలన వార్తగా మారింది. కరోనా వైరస్ తీవ్రతను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా బర్మా దేశం నుంచి వచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచారు. అయితే, ఢిల్లీలోని నిజాముద్దీన్‌కు వెళ్లివచ్చిన వారిని గుర్తించడంలో భాగంగా పోలీసులు ఆయా ప్రార్థన మందిరాల్లో ఎవరెవరు ఉంటున్నారో తెలుసుకునే ప్రయత్నం చేశారు. 17 మందిని నల్లగొండ పోలీసులు మంగళవారం అర్ధరాత్రి గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వీరికి నార్కట్‌పల్లిలోని ఒక ఫంక్షన్ హాలులో వసతి కల్పించి బుధవారం కరోనా వైద్య పరీక్షల కోసం హైదరాబాద్‌కు తరలించారు. బర్మా దేశం నుంచి హైదరాబాద్‌లోని బాలాపూర్ ప్రాంతంలోని బాబానగర్‌కు చేరుకున్న వీరు మార్చి 17వ తేదీన మత ప్రచారం కోసం నల్లగొండకు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. పట్టణంలోని మక్కా, జమ, కువా మసీదుల్లో బర్మా దేశీయులు ఉండి మతప్రచారం చేపట్టారని పోలీసులు పేర్కొన్నారు.

మర్కజ్ వెళ్లిన మిగతా వారి కోసం గాలింపు

వారంతా నేరుగా పరీక్షలు చేయించుకోవాలి
ప్రభుత్వ విజ్ఞప్తిని నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు
లాక్‌డౌన్ నిర్లక్ష్యం చేసే వారిపైనా కేసులు

హైదరాబాద్,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): ఢిల్లీ మర్కజ్ ప్రార్థనలకు వెళ్లి వచ్చిన వారిలో ఇంకా కొందరి ఆచూకీ తెలియడం లేదు. వారు పరీక్షలు చేయించుకోవాలన్న ప్రభుత్వ విన్నపాన్ని కూడా పట్టించుకున్నట్లుగా లేదు. దీంతో వారి గురించి ఆరా తీస్తున్నారు. ఢిల్లీ వెళ్లివచ్చిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ముఖ్య మంత్రి కేసీఆర్ ఇప్పటికే సూచించారు. ప్రభుత్వమే ఖర్చును భరిస్తుందని కూడా చెప్పారు. వైద్య పరీక్షలు చేసేందుకు అవసరమైన మెడికల్ కిట్స్ సిద్ధంగా ఉంచామని సిఎం కెసిఆర్ తెలిపారు. వైద్య సిబ్బంది కోసం హైడ్రాక్సి క్లోరోక్విన్, అజిత్రో మైసిన్ ట్యా÷లబెట్లు సిద్ధం. .కరోనా బాధితులకు వైద్యం చేస్తున్న సిబ్బంది భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. వైద్య సిబ్బందికి కావాల్సిన పిపిఇ కిట్లు, ఎన్ 95 మాస్కులు సిద్ధం చేశామన్నారు. తెలంగాణలో కరోనా వ్యాప్తిని నివారించడానికి సర్కార్ అన్ని చర్యలు తీసుకుంటుందని, లాక్ డౌన్ ను ప్రజలు విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలను పిలుపునిచ్చారు. ఇకపోతే కరోనా వైరస్ వ్యాప్తి నిరోధించాడానికి విశేష కృషి చేస్తున్న వైద్య, పోలీస్ సిబ్బందికి మార్చి నెల పూర్తి వేతనం చెల్లించాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారు. వీరి సేవలకు గుర్తింపుగా అదనపు నగదు ప్రోత్సాహం కూడా అందించాలని సిఎం నిర్ణయం తీసుకున్నారు. ఇన్సెంటివ్ ను రేపో మాపో ప్రకటించే అవకాశం ఉంది. మరికొద్ది రోజులు ప్రజలు సహకరిస్తే రాష్ట్రంలో కరోనా వైరస్ అరికట్టవచ్చని తెలిపారు. కరోనా వైరస్ తెలంగాణలో రోజురోజుకు విజృంభిస్తుంది. రాష్ట్రంలో ఇప్పటివరకు కరోనాతో 9మంది మృతి చెందారు. బుధవారం 30 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఒక్కరోజే కరోనాతో ముగ్గురు మృతిచెందినట్టు సిఎం సమీక్షలో అధికారులు వెల్లడించారు. గాంధీ హాస్పిటల్‌లో ఇద్దరు, యశోదలో ఒకరు కరోనాతో మృతి చెందారు. కరోనాతో చనిపోయిన ముగ్గురు మర్కజ్ కు వెళ్లివచ్చిన వారిగా అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకూ తెలంగాణలో కరోనా పాజిటివ్ కేసుల 127 చేరాయి. అయితే మర్కజ్ యాత్రకు వెళ్లి వచ్చిన వారిలో 300 మందికి ఇంకా పరీక్షలు నిర్వహించాల్సిఉందని అధికారులు తెలిపారు. ఇకపోతే కరోనా వైరస్ భయాందోళన సృష్టిస్తుంటే సిటీలో రోజు వేలల్లో లాక్ డౌన్ రూల్స్ బ్రేక్ చేస్తున్నరు. పోలీసుల నిఘా తక్కువగా ఉన్న ప్రాంతాల్లోని రోడ్లపై వెహికల్స్‌తో యథేచ్ఛగా తిరుగుతున్నరు. నిత్యావసరాల కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇష్టమొచ్చినట్లు బయటకు వస్తున్నరు. చెక్ పోస్ట్ ల వద్ద డ్యూటీలో ఉన్న పోలీసులకు మస్కా కొట్టి తప్పించుకుంటున్నరు. లాక్ డౌన్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి గ్రేటర్ లోని మూడు కమిషనరేట్ల పరిధిలో రోజుకు సగటున 28 వేల వెహికల్స్ రో÷డడెక్కాయి. గడిచిన వారం రోజుల్లో 2.8 లక్షల వెహికల్స్ పై ట్రాఫిక్ పోలీసులు ఎంవీ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. ఇవే కాకుండా పోలీస్ చెకింగ్స్, సీసీ కెమెరాలకు చిక్కకుండా సిటీ రోడ్లపై యువత తిరుగుతూనే ఉన్నారు. చెక్ పోస్టుల వద్ద చెకింగ్‌ల్లో పోలీసులు వాహనదారుల డేటాను 'టీఎస్ కాప్' లో అప్ లోడ్ చేస్తున్నారు. టూ వీలర్ పై ఒకరి కంటే ఎక్కువ మంది , కార్లలో ముగ్గురు ట్రావెల్ చేసినా కేసులు నమోదు చేస్తున్నారు. నిత్యావసర, మెడికల్ సంబంధ అవసరాల కోసం తప్ప ఇతర పనులపై వచ్చే వెహికల్స్‌ను ఎపిడమిక్ డిసీజెస్ యాక్ట్ ?1897 కింద సీజ్ చేసి స్థానికి పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. లాక్ డౌన్ అనంతరం రిలీజ్ కు చర్యలు తీసుకుంటారు. ఇలా రోజు రో÷డడెక్కుతున్న వారిలో కేవలం 35 శాతం మంది మాత్రమే నిత్యావసరాలు, అత్యవసర పరిస్థితిలో ఇండ్ల నుంచి బయటికి వస్తున్నారు. సిటీ రోడ్లపై తిరిగే వారిలో 45 శాతం మంది ఎసెన్షియల్ సర్వీసుల్లోని మెడికల్ సిబ్బంది, శానిటేషన్, సోషల్ వర్కర్స్ ఉన్నారు. మరో 20 శాతం మంది అనవసరంగా రోడ్లపైకి వస్తున్నట్టు గుర్తించినట్లు పోలీసులు చెప్తున్నారు.

ఎపిలో విస్తరిస్తున్న కరోనా కేసులు

మరో 21 కరోనా పాజిటివ్ కేసులు నమోదు
మొత్తం 132కి చేరుకున్న పాజిటివ్ కేసుల సంఖ్య

అమరావతి,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌లో కరోనా తీవ్రంగా విస్తరిస్తోంది. కరోనా విలయ తాండవం చేస్తోంది. ఇంతవరకు ప్రపంచాన్ని గడగడలాడించిన ఏ వైరస్ ఏపీ ప్రజలకు నిద్ర లేకుండా చేస్తోంది. గురువారంరానాడు మరో 21 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రంలో మొత్తం కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 132 కి చేరాయి. ఈ వైరస్ ఉన్న వ్యక్తి ముట్టుకున్న ఏ వస్తువును ముట్టుకున్నా ఇంకొకరికి సోకవడం వల్లే ఇది ఇంత వేగంగా వ్యాప్తిచెందుతోంది.

ఇందులో 70 మంది ఢిల్లీ వెళ్లివచ్చిన వారివి లేదా వారితో లింకులు ఉన్నవాళ్లు వున్నారు. బుధవారం ఒక్కరోజే 67 కొత్త పాజిటివ్ కేసులు నమోదైయాయి. ఈ మేరకు రాష్ట్ర నోడల్ అధికారి అర్జా శ్రీకాంత్ ఒక ప్రకటన విడుదల చేశారు. పాజిటివ్‌గా తేలినవారిలో ఎక్కువ మంది ఢిల్లీ వెళ్లివచ్చినవారు – వారితో సన్నిహితంగా ఉన్నవారేనని తెలుస్తోంది. నెల్లూరులో గురువారం ఒక్క రోజే 17 పాజిటివ్ కేసులు నమోదు కాగా, ఇప్పటి వరకు మొత్తం 20 పాజిటివ్ కేసులు నెల్లూరులో నమోదయ్యాయి. ఇక మిగిలిన జిల్లాల విషయానికి వస్తే పశ్చిమ గోదావరిలో 14, విశాఖపట్నంలో 11, ప్రకాశం జిల్లాలో 17, కర్నూల్‌లో 1, కృష్ణాజిల్లాలో 15, కడపలో 15, గుంటూరులో 20లో నమోదయ్యాయి. ఇక తూర్పుగోదావరిలో 9, చిత్తూరులో 8, అనంతపురంలో 2 కేసులు నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 1800 మందికి కరోనా పరీక్షలు నిర్వహించిన వైద్యులు.. 1175 మందికి కరోనా నెగటివ్‌గా నిర్ధారించారు. ఇంకా వీటిలో 493 మంది పరీక్ష ఫలితాలు రావాల్సి ఉన్నాయి. గురువారం వచ్చిన కేసుల్లో కూడా పాజిటివ్ కేసుల్లో ఎక్కువ భాగం ఢిల్లీలో మత ప్రార్థనలకు వెళ్లి వచ్చినవారేనని తెలుస్తోంది. మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 109 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇక భారత్‌లో ఇప్పటి వరకు 1980 మంది కరోనా బారినా పడగా.. 59 మంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే 144 మంది కోలుకుని డిశ్చార్జి అయ్యారు. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా కరోనా కేసులు 9 లక్షలు దాటాయి. వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ... జలుబు, జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అనిపించిన వారు స్వచ్ఛందంగా ముందుకొచ్చి వైద్య సహాయం తీసుకోవాలిందిగా సూచించారు. ఇది ప్రాణాంతక వ్యాధేమి కాదని.. చికిత్స తీసుకుంటే తగ్గిపోతుందన్నారు. వైరస్ సోకిన వారిలో మరణాల శాతం 3 కంటే తక్కువే ఉందన్నారు. ఈ సమయంలో వృద్ధులు, ఇతర జబ్బులు ఉన్న వారు జాగ్రత్తగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

200 మంది పైలట్లతో ఒప్పందాలను రద్దుచేసిన ఎయిర్‌ఇండియా

న్యూఢిల్లీ,ఏప్రిల్ 2: కరోనా లాక్‌డౌన్ కొనసాగుతున్న నేపథ్యంలో ప్రభుత్వరంగ విమానయానసంస్థ ఎయిర్ ఇండియా సుమారు 200 మంది పైలట్ల కాంట్రాక్టులను తాత్కాలికంగా రద్దు చేసింది. సంస్థ అవరసాల రీత్యా ఉద్యోగవిరమణ పొందిన 200 మంది పైలట్లను అంతర్జాతీయ, దేశీయ విమానాలు నడపడానికి పునర్ నియమించింది. ఈ మేరకు వీరితో కుదుర్చుకున్న ఒప్పందాలను ఈ నెల 14 వరకు రద్దు చేస్తున్నట్లు కంపెనీ పేర్కొంది. గత కొన్ని వారాలుగా విమానాలు నడవకపోవడంతో రెవెన్యూ పూర్తిగా పడిపోవడంతోనే వీరిని తొలగించామని, మళ్లీ పరిస్థితులు కుదుటపడిన తర్వాత వారిని విధుల్లోకి తీసుకుంటామని వెల్లడించింది.

నాలుగు రోజులపాటు పూర్తి లాక్‌డౌన్‌లో నిర్మల్ పట్టణం

నిర్మల్, ఏప్రిల్2 : నిర్మల్ పట్టణంలో రేపటి నుండి నాలుగు రోజులపాటు పూర్తిగా లాక్‌డౌన్ అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ తెలిపారు.

నేడు కలెక్టర్ చాంబర్‌లో పోలీస్, వైద్య, మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నిర్మల్ పట్టణంలో కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు శుక్రవారం నుండి నాలుగు రోజులపాటు పూర్తిగా లాక్‌డౌన్ అమలు చేయనున్నట్లు తెలిపారు. అంబులెన్స్ సేవలు, నిత్యావసర సరుకుల వాహనాలు తప్ప వేరే ఏ ఇతర వాహనాలను అనుమతించేది లేదన్నారు.

పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఉన్న కురగాయల మార్కెట్‌ను పూర్తిగా మూసేసి వేరు వేరు ప్రాదేశాల్లో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వైద్య బృందాలు ఇంటింటికి వెళ్లి సర్వే చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శశిధర్ రాజు, జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, డీఎస్‌పీ ఉపేందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వసంతరావు, జిల్లా ఏరియా ఆస్పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ దేవేందర్ రెడ్డి, జిల్లా కరోనా నియంత్రణ నోడల్ అధికారి డాక్టర్ కార్తీక్ పాల్గొన్నారు.

సత్ఫలితాలనిస్తోన్న వాలంటీర్ల సేవలు
కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్, ఏప్రిల్ 2(నేటినిజం ప్రతినిది):కరోనా వైరస్ వ్యాప్తి నిరోధక చర్యల్లో భాగంగా విధులను నిర్వహిస్తున్న పోలీసులకు సహాయం అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకువచ్చిన వాలంటీర్ల సేవలు సత్ఫలితాలనిస్తోంది. కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడి కోవిడ్-19సేవల్లో భాగస్వాములయ్యేందుకు ముందుకురావాలని ఇచ్చిన పిలుపుమేరకు 160మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకువచ్చిన విషయం విదితమే.

గురువారం ఉదయం నుండి పోలీస్‌శాఖలోని వివిధ విభాగాలకు చెందిన పోలీసులు వాలంటీర్ల సేవలను వినియోగించుకుంటున్నారు. ఉయయం 06గంటల నుండి 10గంటల వరకు వీరి సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారు. వాలంటీర్లుగా ముందుకు వచ్చిన వారికి పోలీస్‌శాఖ తరపున ఉచితంగా అల్పాహారం అందించడం జరుగుతున్నది. కూరగాయల మార్కెట్లు, మెడికల్‌షాపులు, నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసేందుకు సూపర్‌మార్కెట్లకు వద్దకు వచ్చే ప్రజలను సామాజికదూరం పాటించేలా చర్యలు తీసుకోవడం, వారిని క్రమపద్ధతిలో క్యూలో నిలబడేలా చూస్తున్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యల్లో సైతం వాలంటీర్లు తమవంతు సేవలందిస్తున్నారు. నిత్యావసరాల వస్తువుల కొనుగోలుకు వాహనాలపై వచ్చేవారికి పార్కింగ్ స్థలాలను చూపుతున్నారు. వాలంటీర్లకు ఒకఐడికార్డు, టీషర్టులను అందజేశారు. లాక్‌డౌన్ అనంతరం సేవందించిన వాలంటీర్లలందరికీ ప్రశంసాపత్రాలను అందజేస్తామని పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి ప్రకటించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ అన్నివర్గాలకు చెందిన ప్రజలు కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా సామాజికదూరం పాటించడం, లాక్‌డౌన్, కర్ఫ్యూల ఆదేశాలను పాటించాలన్నారు. సామాజికదూరం పాటించడంతోపాటు, వైద్యుల సలహాలు, జాగ్రత్తలను పాటించాలని కోరారు. కరోనా వైరస్ నిరోధక చర్యల్లో భాగంగా పోలీస్‌శాఖ కమీషనరేట్‌వ్యాప్తంగా గ్రామాల్లోని ప్రతివాడలలో వాహనాలపై తిరుగుతూ మైక్‌సెట్‌ల ద్వారా కరోనా వ్యాప్తి నిరోధకచర్యలు, లాక్‌డౌన్,కర్ఫ్యూ అమలుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. నియమనిబంధనలు విస్మరించి రోడ్లపై వచ్చేవారికి సంబంధించిన వాహనాలను సీజ్‌చేయడంతోపాటు జరిమానాలు విధించడం, విధులకు ఆటంకం కల్పించేవిధంగా ప్రవర్తించేవారిపై కేసులను నమోదుచేస్తామని హెచ్చరించారు. సడలింపులకు సంబంధించి నిర్ణీత సమయాల్లోనే నిత్యావసరవస్తువులు, మందులు కొనుగోలు చేసేందుకు బయటకు రావాలని, ఏదోవంక చెబుతూ, సరైన ఆధారాలులేకుండా రోడ్లపై వచ్చే వారిపై కూడా కేసులను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. లాక్‌డౌన్ అమలునేపథ్యంలో అన్నివర్గాలకు చెందిన ప్రజలు స్వీయనిర్భందాన్ని పాటించి కరోనా వైరస్ వ్యాప్తి నిరోధకచర్యల్లో భాగస్వాములుకావాలని కోరారు.

కల్లు దొరక్క మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి
ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకుని ఆత్మహత్య

రంగారెడ్డి,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ నేపథ్యంలో కల్లు దొరక్క పోవడంతో మతిస్థిమితం కోల్పోయిన ఓ వ్యక్తి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కొత్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొడిచర్ల గ్రామానికి చెందిన చింతకింది లక్ష్మయ్య(39) అనే వ్యక్తికి కల్లు సేవించే అలవాటు ఉంది. లాక్‌డౌన్ సందర్భంగా కొన్ని రోజులుగా కల్లు దుకాణాలు బంద్ ఉండడంతో కల్లు దొరక్క లక్ష్మయ్య మతిస్థిమితం కోల్పోయాడు. గ్రామంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పట్టుకుని విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య ఉమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్‌పెక్టర్ చంద్రబాబు తెలిపారు.

ఐసోలేషన్ పడకల కోసం 5వేల రైల్వే కోచ్‌ల ఆధునీకరణ
ఢిల్లీ మర్కజ్ ఘటన తరవాతనే పెరిగిన కేసులు
కేంద్ర ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శి లవ్ అగర్వాల్

న్యూఢిల్లీ,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ):దేశంలో కరోనా మహమ్మారి వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో రైళ్లలో ఐసోలేషన్ పడకల కోసం 5 వేల రైల్వే కోచ్‌లను ఆధునీకరించామని కేంద్ర ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శి లవ్ అగర్వాల్ తెలిపారు. వీటిలో దాదాపు 3.2 లక్షల ఐసోలేషన్ పడకలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకు 47 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 1,637 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయిందన్నారు. గత 24 గంటల్లో 386 పాజిటివ్ కేసులు నమోదయ్యాయన్నారు. ఢిల్లీ మర్కజ్ ఘటన తరవాతనే కేసుల సంఖ్య పెరిగిందన్నారు. వారందిరిని గుర్తించి క్వారంటైన్ నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో లాక్‌డౌన్ సమర్థంగా అమలవుతోందని.. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. లాక్‌డౌన్‌కు ప్రతిఒక్కరూ సహకరిం చాలని.. అప్పుడే కరోనాపై విజయం సాధ్యమని లవ్ అగర్వాల్ అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా 21,486 సహాయ శిబిరాలు నడుస్తున్నాయని.. వాటిలో 6.71 లక్షల మందికి వసతి కల్పిస్తున్నామని ఆయన వివరించారు. నిత్యావసరాల కొనుగోలు సమయంలో సామాజిక దూరం పాటించాలని సూచించారు. రాష్ట్రాల సీఎస్‌లు, డీజీపీలతో కేబినెట్ కార్యదర్శి చర్చలు జరిపారని.. రాష్ట్రాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు వివరించారు. లాక్‌డౌన్ తర్వాత కేంద్ర ప్రభుత్వం 6 లక్షల మంది వలస కూలీలకు వసతి కల్పిస్తూ 25 లక్షల మందికి ఆహారం అందిస్తోందని తెలిపారు. ఎవరూ భయాందోళన చెందవద్దని.. పరిస్థితి అదుపులోనే ఉందని ఆయన చెప్పారు.

ఒంటిమిట్ట రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు
ధ్వజారోహణంతో ప్రారంభమైన ఉత్సవాలు

కడప,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): కడప జిల్లా ఒంటిమిట్టలోని పురాతన చారిత్రక ప్రాశస్త్యం గల శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో గురువారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 11వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగనున్నాయి. టిటిడికి అనుబంధంగా ఉన్న ఈ ఆలయంలో టిటిడి ఆధ్వయర్యంలో ఏటా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. పాంచరాత్ర ఆగమశాస్త్ర బద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్టించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టాన్ని నిర్వహించారు. ధ్వజస్తంభానికి నవకలశ పంచామృతాభిషేకం చేసి సకలదేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. అదేవిధంగా, శ్రీరామనవమి, పోతన జయంతిని నిర్వహించారు. కరోనా వైరస్ వ్యాప్తి నివారణ చర్యల్లో భాగంలో ఆలయంలో భక్తుల దర్శనాన్ని నిలుపుదల చేసిన విషయం తెలిసిందే. ధ్వజారోహణం ఘట్టాన్ని ఏకాంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, అర్చకస్వాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజంపేట ఎమ్మెల్యే, టిటిడి ధర్మకర్తల మండలి సభ్యుడు మేడా మల్లికార్జునరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ కోదండరామస్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 7న శ్రీ సీతారాముల కల్యాణాన్ని ఆలయ ప్రాంగణంలో ఏకాంతంగా నిర్వహిస్తారు. భక్తులు తమ ఇంటి నుండి రాములవారి కల్యాణాన్ని వీక్షించేందుకు వీలుగా శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తారు.

కరోనా విభృంభిస్తోంది ప్రజలు అప్రమత్

కరోనాకు బలయిన పద్మశ్రీ అవార్డు గ్రహీత

చికిత్స పొందుతూ నిర్మల్ సింగ్ మృతి

న్యూఢిల్లీ,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ బారిన పడి పద్మశ్రీ అవార్డు గ్రహీత, గుర్బానీ గాయకుడు నిర్మల్ సింగ్ (62) గురువారం ఉదయం కన్నుమూశారు. నిర్మల్ సింగ్ ఇటీవలే విదేశాల నుంచి పంజాబ్‌కు వచ్చాడు. మార్చి 30వ తేదీన ఆయనకు శ్వాస సంబంధ సమస్యలు తలెత్తాయి. దీంతో అతన్ని ఆస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించగా, కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. బుధవారం సాయంత్రం నిర్మల్ సింగ్‌కు వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. చికిత్స కొనసాగుతుండగానే ఇవాళ ఉదయం 4:30 గంటలకు నిర్మల్ సింగ్ మృతి చెందినట్లు పంజాబ్ విపత్తు నిర్వహణ ప్రత్యేక అధికారి కేబీఎస్ సిద్ధూ తెలిపారు. మార్చి 19వ తేదీన చండీఘర్‌లోని నిర్మల్ నివాసంలో ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనలకు కుటుంబ సభ్యులతో పాటు పలువురు హాజరయ్యారు. అయితే నిర్మల్ భార్య, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు, డ్రైవర్‌తో పాటు మరో ఆరుగురికి ఐసోలేషన్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నారు. నిర్మల్ సింగ్ 2009లో పద్మశ్రీ అవార్డు అందుకున్నారు. పంజాబ్‌లో మొత్తం కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 46కు చేరుకుంది. కరోనా వైరస్ పాజిటివ్ కేసుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. ఇప్పటికే 1800కు పైగా పాజిటివ్ కేసులు నమోదవ్వగా.. ముప్పై మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. తాజాగా ఈ మహమ్మారి పద్మశ్రీ అవార్డు గ్రహీత నిర్మల్ సింగ్ ఖల్సాను కూడా పొట్టనపెట్టుకుంది. నిర్మల్ సింగ్ ఖల్సాకు తాజాగా జరిపిన పరీక్షల ఫలితాలు బుధవారం వచ్చాయి. ఈ రిపోర్టుల్లో ఆయనకు కరోనా పాజిటివ్ అని తేలడంతో.. వెంటనే ఆయన్ను ఐసోలేషన్‌కు తరలించి చికిత్స అందిస్తుండగా.. ప్రాణాలు కోల్పోయారు. పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయ కమిటీలో నిర్మల్ సింగ్ ఖల్సా పనిచేశారు. గురువారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఆయన మరణించినట్లు పంజాబ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కేబీఎస్ సిద్ధూ వెల్లడించారు.

తబ్లిగీ జమాత్‌లో పాల్గొన్నవారికి పరీక్షలు నిర్వహిస్తున్నాం'

హైదరాబాద్, ఏప్రిల్ 2: మర్కజ్ హౌజ్‌లో తబ్లిగీ జమాత్ నిర్వహించిన కార్యక్రమంలో మహారాష్ట్ర నుంచి 1400 మంది పాల్గొన్నారని, వారిలో సుమారు 1300 మందిని గుర్తించామన్నారు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి రాజేష్ తోప్. వారికి ప్రస్తుతం కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. మర్కజ్ సామూహిక ప్రార్థనల తర్వాత దేశంలో కరోనా కేసుల సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. దీంతో ప్రభుత్వాలు ఆ ప్రార్థనల్లో ఎంతమంది పాల్గొన్నారు, వారి వల్ల ఈ వైరస్ ఎంతమందికి సోకిందని ఆదోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే కర్ణాటక నుంచి పాల్గొన్న 391 మందిని క్వారంటైన్ తరలించారు.

పంటల కొనుగోళ్లకు పక్కాగా ఏర్పాట్లు

రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు
నిజామాబాద్ పర్యటనలో మంత్రి నిరంజన్ రెడ్డి

నిజామాబాద్,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): పంటల కొనుగోళ్లకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోళ్లకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పప్పుశనగ, పొద్దుతిరుగుడు రైతులు ఆందోళన చెద్దొద్దని సంబంధిత రైతుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి పంటలను కొనుగోలు చేయనున్నట్లు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. మంత్రి నిజామాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు.

పర్యటనలో భాగంగా మంత్రి ఇందల్‌వాయి మండలం గన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అదేవిధంగా జక్రాన్‌పల్లి మండలం నారాయణపేట గ్రామంలో పసుపు దిగుబడులను అదేవిధంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ...

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తుందన్నారు. పప్పుశనగ, పొద్దతిరుగుడు రైతులు అతిత్వరలోనే ప్రభుత్వం నుండి సానుకూల నిర్ణయాన్ని వింటారన్నారు. పప్పుశనగ లక్షా 89 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి రానుంది. కాగా కేంద్రం 47 వేల 600 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు అనుమతిం చిందన్నారు. మరొవైపు పొద్దతిరుగుడు 7 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా ఉండగా కేంద్రం కేవలం 1,700 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు మాత్రమే అవకాశం ఇచ్చిందన్నారు. కాగా జొన్నల కొనుగోలుకు అసలు అనుమతే ఇవ్వలేదన్నారు. రాష్ట్ర పరిస్థితులను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తే సంతోషం. లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులెవరూ ధాన్యాన్ని మార్కెట్లకు తీసుకురావొద్దన్నారు. కరోనా వైరస్ ప్రబలకుండా మార్కెటింగ్ శాఖ ద్వారా గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కూపన్ల ప్రకారం కొనుగోలు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

జిల్లాలో 250 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

కసరత్తు చేస్తున్న జిల్లా అధికార యంత్రాంగం

వరంగల్ రూరల్ ,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): గత వానాకాలం సీజన్‌లో ప్రభుత్వం జిల్లాలో 110 సెంటర్ల ద్వారా రైతుల నుంచి నేరుగా 1.77 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది.

ప్రస్తుత యాసంగి సీజన్‌లో ఇం తకంటే ఎక్కువ ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉండడం, కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా అదనపు సెంటర్లు నెలకొల్పాల్సి ఉన్నందున 250 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. కనీసం 223 కేంద్రాలైనా ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవడం, ఎస్సారెస్పీ కాల్వల ద్వారా కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నీరు చెరువుల్లోకి వస్తుండడం, భూగర్భ జలమట్టం పెరుగడం వల్ల ప్రస్తుత యాసంగి సీజన్‌లో జిల్లాలో వరి పంట సాగు విస్తీర్ణం పెరిగింది. 86,844 ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేసినట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. సుమారు 2.80 లక్షల టన్నుల ధాన్యం దిగుబడులొస్తాయని అంచనా వేశారు.

ఈ మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం కసరత్తు జరుగుతున్నది. సెంటర్లను పెంచాలంటే తేమ కొలిచే, వేయింగ్ మిషన్లు కావాలి. వీటికి తోడు ట్రాన్స్‌పోర్టు, హమాలీ వ్యవస్థను కూడా తయారు చేసుకోవాల్సి ఉంది. ముందుగా అందుబాటులో ఉన్న 110 సెంటర్ల ద్వారా రైతుల యాసంగి ధాన్యాన్ని నూరుశాతం కొనే దిశలో అడుగులు వేస్తున్నారు. జనగామ జిల్లాలో 184 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే జిల్లాలో 1.14లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తున్నారు. ఈ మేరకు 1.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది. లాక్‌డౌన్ నేపథ్యంలో వ్యవసాయ మార్కెట్లు బంద్ ఉండడంతో గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.

కడప ఫాతిమా కళాశాలలో కరోనా ఆస్పత్రి

పరిశీలించిన మంత్రి అంజాద్ పాషా

కడప,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): కడపలో కరోనా కేసులు కలకలం రేపుతున్నాయి. ఫాతిమా కళాశాలలో కోవిడ్ 19 వైద్యశాలను ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాషా గురువారం పరిశీలించారు. ఒక్కరోజే 15 పాజిటివ్ కేసులు నమోదు కావడంతో ప్రజలు భయాందోళనకు గురువుతున్నారని, ఇప్పటికే సరిహద్దు ప్రాంతాలను మూసివేసినట్లు తెలిపారు.

ప్రజలందరూ సామాజిక దూరాన్ని పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 200 మందిని పరీక్షించగా, ఒక్కరోజే 15 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యా యని, మరో 25 మంది రిపోర్ట్స్ రావాల్సి ఉందని తెలిపారు.

ఆసుపత్రిలో అన్ని వసతులు కల్పించి సిబ్బంది కొరత లేకుండా చూశామన్నారు. అవసరమైతే ప్రైవేట్ ఆసుపత్రులను కూడా వినియోగిస్తా మన్నారు. పాజిటివ్ కేసులు నమోదైన ప్రాంతాలను రెడ్ జోన్ గా ప్రకటించి వారందరికీ నిత్యావసర వస్తువులు డోర్ డెలివరీ చేస్తున్నట్లు చెప్పారు. ఢిల్లీలోని ఇస్తిమాకు వెళ్లిన వారందరిని గుర్తించి క్వారంటైన్‌లో ఉంచామని, అజ్ఞాతంలో ఉన్న వ్యక్తులు స్వచ్ఛందంగా సమాచారం అందించి అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రాజధానిలో ఇళ్ల నిర్మాణ పథకంపై కీలక నిర్ణయం

-సిఆర్‌డిఏ ప్లాన్‌లో మార్పులకు ఆదేశాలు

అమరావతి,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): రాజధానిలో అందరికీ ఇళ్ల పథకం వర్తింపుపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అవసరమైతే సీఆర్డీయే మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేయాలని కూడా ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా పథకాన్ని అమలు చేయాలని గుంటూరు, కృష్ణా జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది.

గతంలో ప్రభుత్వం 107 జీవోను జారీ చేసింది. ఈ జీవో ప్రకారం గుంటూరు, విజయవాడ, మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల, పెదకాకానీలలో ఉండే సుమారు 51వేల మందికి రాజధానిలో ఉన్న మూడు గ్రామాల్లోని 1251 ఎకరాలు కేటాయించాలని 107 జీవోను జారీ చేసింది. ఈ మేరకు లబ్దిదారులను ఎంపిక చేసి.. వారికి ప్లాట్లు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

అయితే రాజధాని మాస్టర్ ప్లాన్ అమలులో ఉన్న తరుణంలో రాజధాని పరిధిలో ఉండే ఇళ్లు లేనివారికి గృహాలు ఇవ్వల్సిందేగానీ.. రాజధాని బయట అంటే.. 29 గ్రామాల వెలుపల ఉన్నవాళ్లకు ఎలా ఇళ్ల స్థలాలు ఇస్తారని పేర్కొంటూ రాజధాని రైతులు హైకోర్టులో పిటిషన్ వేశారు.

దీనిపై వాదనలు విన్న అనంతరం న్యాయస్థానం ప్రభుత్వం విడుదల చేసిన జీవో 107ను సస్పెండ్ చేసింది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం మరో జీవోను జారీ చేసింది. సీఆర్డీయే చట్టం పరిధికి లోబడే మాస్టర్ ఎ÷-లాన్ స్థాయిలో మార్పులు ఉండాలని ఆ జీవోలో స్పష్టం చేసింది.

తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం

సీతారామచంద్రమూర్తులకు స్నపన తిరుమంజనం

తిరుమల,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): శ్రీవారి ఆలయంలో గురువారం శ్రీరామనవమి ఆస్థానాన్ని పురస్కరించుకొని శ్రీసీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, అర్చన ఏకాంతంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిం చారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రములు, దివ్యప్రభందములోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ వేద పఠనంతో శ్రీవారి ఆలయం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో ఏ.వి.ధర్మారెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మర్కజ్‌లో పాల్గొన్న 391 మందికి క్వారంటైన్: యెడియూరప్ప

హైదరాబాద్, ఏప్రిల్ 2: ఢిల్లీలోని నిజాముద్దీన్ మర్కజ్‌ను సందర్శించిన 391 మందిని గుర్తించామని, వారిని క్వారంటైన్‌కు తరలించాని కర్ణాటక ముఖ్యమంత్రి యెడియూరప్ప తెలిపారు. బీదర్‌లో 91 మందికి పరీక్షలు నిర్వహించగా 11 మందికి కరోనా పాజిటివ్ తేలిందని పేర్కొన్నారు. మార్చి నెలలో మర్కజ్ తబ్లిగీ జమాత్ సంస్థ నిర్వహించిన మతపరమైన కార్యక్రమంలో దేశ విదేశాల నుంచి సుమారు 9000 మంది పాల్గొన్నారు. వీరిలో ఇప్పటికే వారిలో 6000 మందిని గుర్తించి పరీక్షలు నిర్వహించగా 300 మందికిపైగా కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. మరో 3000 మందిని గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

ఆస్తి పన్ను చెల్లింపు గడువు పొడిగింపు

హైదరాబాద్,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ కట్టడికి లాక్‌డౌన్ అమలవుతున్న నేపథ్యంలో తెలంగాణ లో ఆస్తి పన్ను చెల్లింపుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. తెలంగాణ రాష్ట్ర మున్సిపాలిటీల చట్టం సెక్షన్ 100 (2)ను సవరిస్తూ 2019-20 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను చెల్లింపు గడువును మూడు నెలల పాటు జూన్ 30 వరకూ పొడిగిస్తున్నట్టు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ, నగరపాలక సంస్థల్లో పొడిగించిన గడువుకు అదనంగా ఎలాంటి పెనాల్టీలు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. జీహెచ్ఎంసీ పరిధిలోనూ 2019-2020 ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను, ఇతర బకాయిల చెల్లింపు గడువును మూడు నెలల పాటు జూన్ 30 వరకూ పొడిగిస్తున్నట్టు జీహెచ్ఎంసీ కమిషనర్ వెల్లడించారు.

వడ్డీ తగ్గింపు ఓ చెత్త నిర్ణయం

కేంద్ర నిర్ణయంపై చిదంబరం ట్వీట్

న్యూఢిల్లీ,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): దేశంలోని చిన్నమొత్తాల పొదుపులపై వడ్డీరేటును తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ నేత పీ చిదంబరం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది మూర్ఖులు ఇచ్చిన సలహాపై తీసుకున్న చెత్త నిర్ణయమని విమర్శించారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత త్రైమాసికంలో భారత ఆర్థిక వృద్ధి 4శాతంకంటే తక్కువగానే ఉందని, ఇప్పుడు ఆలోచించాల్సింది జీడీపీ గురించి కాదని ప్రజల ప్రాణాల గురించి అని పేర్కొన్నారు. 'కొన్నిసార్లు ప్రభుత్వం మూర్ఖపు సలహాలపై నిర్ణయాలు తీసుకుంటుంది. ఇది కూడా ఓ మూర్ఖపు సలహానే. చిన్నమొత్తాలు, పీపీఎఫ్‌లపై వడ్డీరేటును తగ్గించటం సాంకేతికంగా సరైనదే కావచ్చు. కానీ ఈ సమయంలో కచ్చితంగా ఓ చెత్త నిర్ణయమే' అని బుధవారం ట్వీట్ చేశారు. ప్రస్తుత అనిశ్చిత పరిస్థితుల్లో ప్రజలు ఆదాయంకోసం తమ పొదుపులపై వచ్చే వడ్డీపై ఆధారపడుతారని తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా విమర్శలతో దిద్దుబాటు

షెన్‌జెన్ నగరం చారిత్రాత్మక నిర్ణయం
కుక్క, పిల్లి మాంసం విక్రయాలు, తినడంపై శాశ్వత నిషేధం
మే 1నుంచి అమల్లోకి రానున్న నిషేధం
సంతోషం వ్యక్తం చేస్తున్న జంతు ప్రేమికులు

బీజింగ్,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న విమర్శలతో ఎట్టకేలకు చైనాలోని ఒక నగరం కీలక నిర్ణయం తీసుకుంది. కరాళనృత్యం చేస్తున్న కరోనా వైరస్ మహమ్మారి భవిష్యత్తులో వ్యాప్తి చెందకుండా నిరోధించే ప్రయత్నంలో చైనాలోని షెన్‌జెన్ నగరంలో కుక్కలు, పిల్లులు, బల్లులు, పాములు, సహా ఇతర అడవి జంతువుల మాంసం తినడాన్ని నిషేధం విధించింది. అంతేకాదు ప్రస్తుత వైరస్ వ్యాప్తి ప్రారంభంలో చైనా ప్రభుత్వం జారీ చేసిన తాత్కాలిక నిషేధానికి మించి అడవి జంతువుల వ్యాపారం, వినియోగాన్ని శాశ్వతంగా నిషేధించింది.

కుక్క, పిల్లి మాంస విక్రయాలకు ప్రత్యేకతగా చెప్పుకునే షెన్‌జెన్ నగరంలో కుక్క,పిల్లి,పాములు, బల్లుల మాంసం వినియోగాన్ని నిషేధిం చింది. మే 1నుండి ఈ నిషేధం అమల్లోకి వచ్చేలా నిబంధనలను ప్రవేశపెట్టింది.

ఆధునిక సమాజానికి సార్వత్రిక నాగరికత అవసరం అని గుర్తించామని అధికారులు ప్రకటించారు.

పిల్లి, కుక్క మాంసం ఉత్పత్తి, వినియోగాన్ని శాశ్వతంగా నిషేధించిన చైనా మొట్టమొదటి నగరంగా షెన్‌జెన్ అవతరించింది. ఈ నిషేధాన్ని ఉల్లఘింస్తే జరిమానా భారీగానే వుంటుంది. స్వాధీనం చేసుకున్న జంతువుల విలువను బట్టి గణనీయంగా పెరుగుతుంది. ప్రతి సంవత్సరం చైనాలో 10 మిలియన్ కుక్కలు, 4 మిలియన్ పిల్లుల మాంసాన్ని విక్రయిస్తారని అంచనా వేశారు. కాగా సెంట్రల్ చైనా నగరమైన వుహాన్‌లో గత ఏడాది డిసెంబరులో మొట్టమొదట కరోనా వైరస్‌ను గుర్తించారు. వూహాన్ నగరంలో జంతు వధశాల కేంద్రంగా ఈ వైరస్ వ్యాపించిందనే వాదనలు తెరపైకి వచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా కుక్క మాంసం వ్యాపారం జరిగే చైనాలోని నగరాల్లో షెన్‌జెన్ ఐదవ అతిపెద్ద నగరం. 12.5 మిలియన్ల జనాభా ఇక్కడ నివసిస్తారు. తైవాన్, హాంకాంగ్ దేశాల్లోనూ వీటి మాంసం విక్రయాలను నిషేధించిన సంగతి తెలిసిందే. ఇలాంటి సంచలన నిర్ణయం తీసుకున్న నగరంగా షెన్‌జెన్ రికార్డుల కెక్కింది. మరోవైపు ఇది చారిత్రాత్మక నిర్ణయంమంటూ హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ కు చెందిన ప్రముఖుడు డాక్టర్ పీటర్ లి ఈ నిర్ణయాన్ని స్వాగతించారు. ఈ మహమ్మారి నుండి నేర్చుకున్న పాఠాలను తీవ్రంగా పరిగణించి, మరొక మహమ్మారిని నివారించడానికి అవసరమైన మార్పులు చేసిన మొట్టమొదటి నగరం షెన్‌జెన్ అని హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ వన్యప్రాణి విభాగం ఉపాధ్యక్షుడు తెరెసా ఎం.టెలికీ అన్నారు. క్రూరమైన వాణిజ్యాన్ని అంతం చేసే ప్రయత్నాలలో షెన్‌జెన్ విధించిన నిషేధం అభినందనీయమని పేర్కొన్నారు.

నెక్కొండలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

వరంగల్, ఏప్రిల్ 2 : జిల్లాలోని నర్సంపేట నియోజకవర్గం నెక్కొండలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రులు నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు నేడు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. నెక్కొండలో కొనుగోలు కేంద్రం ప్రారంభం అనంతరం చెన్నారావుపేట మండలం అమీనాబాద్, నర్సంపేట మండలం ముథోజిపేటలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. యాసంగిలో రైతులు మొక్కసాగుకు మొగ్గుచూపాల్సిందిగా కోరారు. ఈ కాలంలో మొక్కజొన్న విపరీతంగా దిగుబడి వస్తుందన్నారు. 53 వేల ఎకరాల మొక్కసాగుతో నర్సంపేట నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు.

మానవాళి కనిపించని పెనుముప్పుతో పోరాడుతుందన్నారు. ఈ కష్టకాలంలో అనివార్యంగా ముందుకు తీసుకుపోవాల్సింది వ్యవసాయమేనన్నారు. 14 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుదన్న అంచనాతో ప్రభుత్వం రూ. 3,243 కోట్లు మొక్కజొన్న కొనుగోలుకు కేటాయించినట్లు తెలిపారు. రైతులు విడతలవారీగా కొనుగోలు కేంద్రాలకు వచ్చేలా అధికారులు కూపన్లు జారీచేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ ఏర్పడకుండా చూడాలని పేర్కొన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ... రైతుల కోసమే సీఎం కేసీఆర్ తపన అన్నారు. కరోనా వైరస్ వ్యాప్తి నివారణకు ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామాల నుండి బయటకు రావొద్దన్నారు. ప్రజల కష్టసుఖాల్లో ప్రభుత్వం భాగం పంచుకుంటుందని తెలిపారు. రైతుల కోసం ఏం చేసేందుకైన ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

ఫిలిప్పీన్స్‌లో కఠినంగా లాక్‌డౌన్ అమలు

నిబంధనలు ఉల్లంఘిస్తే కాల్చేయండి
పోలీసు, మిలటరీకి ఫిలిప్పీన్స్ అధ్యక్షుడి సంచలన ఆదేశాలు

మనీలా,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): కరోనా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో పోలీసులు, మిలటరీకి ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు రోడ్రిగో డ్యూటెర్టే సంచలన ఆదేశాలు జారీ చేశారు. కరోనా వైరస్ ప్రబలుతున్న వేళ లాక్‌డౌన్ నిబంధనలను ఉల్లంఘించిన వారిని సహించేది లేదని, వారిని కాల్చి చంపండి అంటూ రోడ్రిగో డ్యూటెర్టే ఆ దేశ పోలీసులు, మిలటరీ అధికారులను ఆదేశించారు. ఫిలిప్పీన్స్ రాజధాని నగరమైన మనీలాలో కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా లాక్ డౌన్ విధించిన నేపథ్యంలో ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు రోడ్రిగో డ్యూటర్టే టెలివిజన్ లో ప్రజలను ద్దేశించి ప్రసంగించారు. లాక్ డౌన్ నిబంధనలు ఉల్లంఘించిన వారిని కాల్చి చంపండి అంటూ ఆయన ఆదేశించారు. లాక్ డౌన్ నిబంధనలను ఉల్లంఘించడం, వైద్య కార్మికులను దూషించడం తీవ్రమైన నేరంగా పరిగణిస్తామని ఆయన చెప్పారు .దేశంలో ప్రతీ ఒక్కరూ ఇంటి నిర్బంధంలో ఉండి కరోనా వైరస్ ప్రబలకుండా సహకరించాలని కోరారు. ఫిలిప్పీన్స్ దేశంలో 2,311 మందికి కరోనా వైరస్ సోకగా, వారిలో 96 మంది మరణించారు. ప్రతీరోజూ వందల సంఖ్యలో కరోనా వైరస్ కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో సమస్య తీవ్రత దృష్ట్యా లాక్ డౌన్ అమలు చేయాలని రోడ్రిగో డ్యూటెర్టే కోరారు. లాక్ డౌన్ నిబంధనలు ఉల్లంఘించి మీ జీవితాలను ప్రమాదంలో పడేస్తే వారిని కాల్చిచంపండి అంటూ అధ్యక్షుడు ఆదేశాలు జారీ చేశారు. కరోనా తీవ్రత దృష్ట్యా దేశాధ్యక్షుడు డ్యూటెర్టే తీవ్రంగా పరిగణించారని, ఈ తీవ్రతను తమ పోలీసులు అర్థం చేసుకున్నారని, కాని ఎవరినీ కాల్చవద్దని ఫిలిప్పీన్స్ పోలీసు చీఫ్ చెప్పారు.

వనపర్తి జిల్లాలో పోలీసుల ఓవర్ యాక్షన్

వ్యక్తిని కిందపడేసి విచక్షణారహితంగా దెబ్బలు
వైరల్‌గా మారిని వీడియో..చర్యలకు ఆదేశించిన కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): వేలాది మంది పోలీసులు రోడ్లపై ఉంటూ.. క్షణం తీరిక లేకుండా పని చేస్తున్నారు. కరోనా భూతం నుంచి ప్రజలను కాపాడుకొనేందుకు తమ ప్రాణాలను ఒడ్డుతున్నారు. వారి సేవలకు దేశమంతా నమస్కరిస్తుంటే.. కొంతమంది పోలీసుల దురుసు ప్రవర్తన విమర్శల పాలవుతోంది. తాజాగా ఓ నెటిజన్ చేసిన ట్వీట్ పోలీసుల వర్గాలను సైతం విస్మయ పరుస్తోంది. వనపర్తి జిల్లాలో ఓ వ్యక్తిని చితకబాదిన పోలీసుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. కొడుకు వేడుకుంటున్నా పోలీసులు అతడిని చికబాద కిందపడేసి తీవ్రంగా తన్నారు. ఇప్పుడా వీడియో వైరల్‌గా మారింది. దీనిని మంత్రి కెటిఆర్‌కు కొందరు ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌కు రిప్లై ఇస్తూ.. మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వారిని ఉపేక్షించమని అన్నారు. సామాన్యులపై పోలీసుల దురుసు ప్రవర్తనను ప్రశ్నిస్తూ లక్ష్మణ్ అనే నెటిజన్ ట్వీట్ చేశారు. వీడియోను అనుసరించి.. తన కుమారుడితో కలిసి వెళుతున్న ఓ వ్యక్తితో పోలీసులకు వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో ఓ కానిస్టేబుల్ ఆ వ్యక్తిని కిందపడేసి విచక్షణా రహింతగా దాడి చేశాడు. అక్కడున్న పోలీసులు అతన్ని విడిపించి జీపులో కూర్చోబెట్టారు. అయితే అక్కడే ఉన్న ఆ వ్యక్తి కుమారుడు బెంబేలెత్తిపోయి.. 'డాడీ వద్దు.. అంకుల్ ప్లీజ్' అంటూ కన్నీళ్లతో వేడుకోవడం అందరినీ కలచి వేసింది. ఈ వీడియో కేటీఆర్‌ను చేరడంతో ఆయన తీవ్రంగా స్పందించారు. కొంతమంది ప్రవర్తనతో వేలాదిమంది కష్టం వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని హోంమంత్రి మహమూద్ అలీ, డీజీపీ మహేందర్ రెడ్డిలన కోరారు.

కరోనా నివారణ చర్యలు భేష్

పేదలకు ఇబ్బందులు రాకుండా సాయం
ప్రధాని మోడీని అభినందించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ

న్యూఢిల్లీ,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): కరోనా నివారణలో భారత్ తీసుకుంటున్న చర్యలకు అంతర్జాతీయంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని మోదీ తీసుకున్న సంక్షేమ చర్యలు ఉత్తమంగా ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. పేద ప్రజల కోసం మోదీ ప్రభుత్వం లక్షా 70 వ